మనమందరం ఇక్కడ కేవలం కొ న్ని సంవత్సరాల పాటు మాత్రమే ఉంటాము, కానీ ఈ ప్రపంచం మా త్రం కోట్లాది సంవత్సరాల పాటు ని లిచి ఉ ంటుంది. చెట్లు ఉన్నాయి, పక్షులు ఉన్నాయి, మేఘాలు ఏర్ప డుతున్నాయి, వర్షం కురుస్తోంది, సూర్యుడు ప్రకాశిస్తున్నాడు. ఈ స మస్త ప్రక్రియ బిలియన్ల సంవత్సరా లుగా నిరంతరాయంగా సాగుతూ నే ఉంది. మరో 40-50 ఏళ్లలో మ నమందరం కనుమరుగైపోతాము, కానీ ఈ సమస్త సృష్టి మాత్రం ఇలా గే కొనసాగుతూనే ఉ ంటుంది. అదే దివ్యత్వం. మరీ గంభీరంగా ఉండ టం కంటే, సరదాగా ఉండటమే మే లు. జీవితాన్ని ఆస్వాదించండి! ఈ భూమిపై మనం గడిపే ఈ స్వల్ప కాలంలో, మనల్ని మనం, అలాగే ఇతరులను కూడా సంతోషంగా ఉంచుకోవాలి. మరెందుకు అనవ సరపు చింతలు.

- గురుదేవ్ శ్రీ శ్రీ రవి శంకర్ జీ




# ప్రజా దీవెన

www.prajadeevena.com

సమ సమాజ సంక్షేమం మా సంకల్పం...

నల్లగొండ | సంపుటి : 11 | సంచిక : 171 | మంగళవారం | 21 ఏప్రిల్ 2026 | పేజీలు : 04 వెల ₹5


# బరాబర్ బరిలో తేల్చుకుందాం

## వచ్చేసారి ప్రతిపక్ష హోదా ఉండదు

అలా చేయకపోతే నా పేరు మార్చుకుంటా

కేసీఆర్‌కు సీఎం రేవంత్ రెడ్డి సవాల్

ఆ దరిద్రుడు పేదలకు ఇళ్లు ఇవ్వలేదు కానీ ఆయన, కొడుకు, బిడ్డ ఫాంహౌజ్‌లు కట్టుకున్నారు

ఆయన చేసిన పాపాలకు ఉరి తీసినా తప్పు కాదు

నిజాం సర్కార్లో అయితే చెట్టుకు కట్టేసి కొట్టేవాళ్లు

15 ఎంపీ స్థానాలు గెలిచి రాహుల్‌ను ప్రధానిని చేద్దాం

వైఎస్-డీఎస్‌లా మహేశ్, నేను.. మళ్లీ అధికారంలోకి

భూపాలపల్లి జిల్లా బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి

రైతు భరోసా రెండో విడత కార్యక్రమానికి శ్రీకారం



**ప్రజా దీవెన, వరంగల్ :** "పాపాల భైరవుడు కేసీఆర్. ఆ దరిద్రుడు పేదలకు ఇళ్లు ఇవ్వలేదు. కానీ, ఆయనో ఫాంహౌజ్.. కొడుకో ఫాంహౌజ్.. అల్లుడో ఫాంహౌజ్.. బిడ్డో ఫాంహౌజ్ మాత్రం కుట్టుకున్నారు. వాస్తు మంచిగ లేదని ప్రగతి భవన్, సచివాలయం కట్టాడు. వచ్చే ఎన్నికల్లో నువ్వో నేనో చూసుకుందాం కేసీఆర్! ప్రజా పాలనా.. పాపాల భైరవుడా!? రాబోయే ఎన్నికల్లో కేసీఆర్‌కు ఇప్పుడున్న ప్రతిపక్ష హోదా కూడా లేకుండా చేయకపోతే నా పేరు మార్చుకుంటా" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సవాల్ చేశారు. కేసీఆర్ చేసిన పాపాలకు ఇదే ఆటవిక రాజ్యమైతే.. అడవిలో ఆయనను చెట్టుకు ఉరేసినా తప్పు లేకుండా పోయేదని మండిపడ్డారు. నిజాం సర్కార్లో అయితే కేసీఆర్‌ను చెట్టుకు కట్టేసి కొట్టేవారన్నారు. భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని

మిగతా 2 లో



## కాళేశ్వరం మరమ్మత్తులకు పక్కా కార్యాచరణ

ఎన్డీఎస్ఏ సూచనల మేరకు మరమ్మతులు.. లక్ష కోట్లు ఖర్చు చేసి లక్ష ఎకరాలకూ నీళ్లివ్వలేదు

కేసీఆర్ హయాంలోనే లీకేజీలు, కుంగుబాటు కూడా

సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి

02



## నువ్వు వెయ్యిజన్మలెత్తినా వెంట్రుకకూడా పీకలేవు

నీశాపనార్థాలు నీకే రిటర్న్ గిఫ్ట్ చూసుకో

ఈ వెధవలు చావాలని పదేపదే అంటే కేసీఆర్ చస్తాడా?

ఇక్కడి దరిద్రం పోయేదాకా పనిచేస్తూనే ఉంటా

కాంగ్రెస్ హయాంలో కుంభకోణాలు తప్ప.. అభివృద్ధి లేదు

ఓట్లేసే ముందు ఆలోచించండని అప్పుడే చెప్పాను

తప్పు చేశామని ప్రజలు ఇప్పుడు బాధపడుతున్నారు

భూముల ధరలు అప్పుడెలా ఉండేవి? ఇప్పుడెలా ఉన్నాయి?

రైతుబంధుకు రాం రాం.. దళిత బంధుకు జై భీమ్

మూసీ వెంట గరీబోళ్లను ఏడిపిస్తున్నారు

బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే హైడ్రాను ఎత్తేస్తాం

జగిత్యాల సభలో కేసీఆర్.. బీఆర్ఎస్‌లో చేరిన జీవన్‌రెడ్డి

రాష్ట్రానికి పట్టిన శని పోవడానికే కేసీఆర్‌తో కలిశా: జీవన్‌రెడ్డి

కరీంనగర్, ఆదిలాబాద్, నిర్మల్ ప్రాంతాల్లోనూ జీవన్‌రెడ్డి ప్రభావం

03

"పొద్దున లేస్తే.. కేసీఆర్ చావాలె అంటరు. నువ్వు వెయ్యి జన్మలెత్తినా నేను చావను నా కొడకా! పిల్లి శాపానికి ఉట్టి తెగిపడతదా? ఈ వెధవలు చావాలంటే కేసీఆర్ చస్తడా? నాకు 72 ఏళ్లు వచ్చాయి.. జీవన్‌రెడ్డికి అంతకన్నా ఎక్కువ. మీ దీవెనలు మాకుంటే.. వయోభారం ఉన్నా సరే రాష్ట్రం కోసం పనిచేస్తాం. ఇక్కడి దరిద్రం పోయేవరకు, ఇది మా తెలంగాణ.. మేం గర్వంగా బతుకుతామని అన్నివర్గాల ప్రజలు మంచిగా బతికేదాకా చివరి శ్వాస వరకు పనిచేస్తూ దూసుకుపోదాం. జగిత్యాల యుద్ధం మీ వంతు.. తెలంగాణ యుద్ధం మా వంతు" అని బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అన్నారు.

## 23న క్యాబినెట్ సమావేశం

'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా' ప్రారంభంపై చర్చ

పరిషత్ ఎన్నికలు, ఇద్దరు ఎమ్మెల్సీలు, ఆర్టీసీ సమ్మె, ఉద్యోగుల సమస్యలు, యాసంగి ధాన్యం సేకరణపైనా

మెట్రోరైలు మొదటి దశ స్వాధీనంపైనా చర్చించే చాన్స్

02

## వరంగల్‌లో ఇద్దరు సబ్ రిజిస్ట్రార్ల అరెస్టు


అవినీతి ఆరోపణలతో ఇటీవల ఏసీబీ తనిఖీలు

ఆధారాలు బయటపడడంతో రిమాండ్‌కు

02



## రేపు ముగియనున్న కాల్పుల విరమణ ఒప్పందం గడువు



## ప్రతిష్టంభనలో 'యుద్ధం'

అమెరికా-ఇరాన్ మధ్య రెండో దఫా చర్చలపై సందిగ్ధత కొనసాగతోంది. చర్చల కోసం ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ నేతృత్వంలో తమ ప్రతినిధులు పాకిస్థాన్‌కు వెళ్లారని ట్రంప్ సోమవారం తెలిపారు. 'వాళ్లు (ఇరాన్) చర్చలకు రావటంలేదని ప్రకటించినప్పటికీ వస్తారనే ఆశిస్తున్నా. అక్కడికి వాళ్లు రావాలి. మేం ఒప్పందం చేసుకోవాలి. వాళ్లు చర్చలకు రాకపోయినా మంచిదే. ప్రస్తుత ఒప్పందం ముగిసిన వెంటనే ఇరాన్‌పై బాంబుల వర్షం కురిపిస్తాం' అని ట్రంప్ హెచ్చరించారు.

04

## జమ్మూకశ్మీర్‌లో ఘోర బస్సు ప్రమాదం



21 మంది మృతి

మరో 51 మందికి గాయాలు

కొండ పైనుంచి బస్సు బోల్తా..

100 మీటర్ల ఎత్తు నుంచి పడిపోవడంతో నుజ్జునుజ్జు

ఉధంపూర్ జిల్లాలో ఘటన



## ద్వైపాక్షిక సంబంధాలు మరింత మెరుగు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 20: దక్షిణ కొరియా అధ్యక్షుడు లీ జే మ్యూంగ్ సోమవారం ప్రధాని మోదీతో భేటీ అయ్యారు. ఢిల్లీలోని హైదరాబాద్ హౌస్ వేదికగా జరిగిన సమావేశంలో వివిధ అంశాలపై మోదీ, మ్యూంగ్ చర్చించారు. ఈ సందర్భంగా ఇరు దేశాలు 15 ఒప్పందాలపై సంతకాలు చేశాయి. ద్వైపాక్షిక వాణిజ్యాన్ని 2030 కల్లా రెట్టింపు చేసేందుకు నిర్ణయించాయి. పారిశ్రామిక సహకారం, ఆర్థిక సంబంధాల బలోపేతానికి భారత్‌లో కొరియా పారిశ్రామిక టౌన్‌షిప్ ఏర్పాటుకు ఒప్పందం కుదిరింది. రక్షణ, కీలక ఖనిజాలు, ఓడల నిర్మాణం, సముద్ర రవాణా, చిప్స్, సెమీ కండక్టర్ల రంగంలో సహకారం పెంపొందించుకోవాలని కూడా నిర్ణయించాయి. భారత్, దక్షిణ కొరియా మధ్య ప్రస్తుతం ఏటా రూ.25,136 కోట్ల వాణిజ్యం జరుగుతోంది.

# బరాబర్ బరిలో తేల్చుకుందాం



మొదటి పేజీ తరువాయి

నస్తురుపల్లిలో సోమవారం జరిగిన బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. అంతకు ముందు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, ఇతర మంత్రులతో కలిసి రైతు భరోసా రెండో విడత కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. రైతు భరోసా పథకంలో భాగంగా రూ.9 వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నామన్నారు. మొదటి, రెండు విడుతల్లో కలిపి రూ.5,700 కోట్లు జమ చేశామని, ఇంకో రూ.3,300 కోట్లు జమ చేస్తామని చెప్పారు. వ్యవసాయం దండగ కాదు.. పండగ చేయాలనే గొప్ప సంకల్పం తీసుకున్నామన్నారు. రైతులు పండించిన సన్న వడ్లను 3.15 కోట్ల మంది పేదలకు సన్న బియ్యంగా అందిస్తున్నామన్నారు. "స్వాతంత్రం వచ్చిన నాటి నుండి గొప్పలు చెప్పుకునేవాళ్లు పేదవాళ్లకు సన్నబియ్యం ఇయ్యాలనే ఆలోచన చేసిర్రా!? గడీల్లో ఉండి బిర్యానీలు తినుకుంటూ దొడ్డు బియ్యం ఇచ్చారు. ఆనాడుసమ్మక్క సారలమ్మ సాక్షిగా నేను, ఆదిలాబాద్‌లో భట్టి విక్రమార్క చేసిన పాదయాత్రల్లో భాగంగా ఇచ్చిన మాట ప్రకారం.. ఏడాది తిరిగేలోగా రైతు రుణమాఫీ చేశాం. దేశానికే ఆదర్శంగా నిలబడ్డాం" అని వ్యాఖ్యానించారు.

### ప్రజా పాలన పోవాల్నా..

"పేదల కళ్లలో ఆనందం చూస్తున్నందుకు ప్రజా పాలన పోవాల్నా!? ఆర్టీసీలో ఉచిత ప్రయాణం ఇచ్చినందుకు పోవాల్నా..? తెలంగాణ ఉద్యమంలో సమిధలైన శ్రీకాంతచారి, కిష్టయ్య ఆలోచనలతో ఏడాదిలోనే 70 వేల ఉద్యోగాలు ఇచ్చినందుకు పోవాల్నా.. సన్న బియ్యం ఇస్తునందుకు పోవాల్నా!? 200 యునిట్ల ఉచిత కరెంట్ ఇస్తున్నందుకు పోవాల్నా? రూ.21 వేల కోట్ల రైతు రుణమాఫీ చేసినందుకు పోవాల్నా, ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నందుకు పోవాల్నా!? బ్యాంకు లింకేజీ రుణాలు ఇస్తూ కోటి మంది మహిళల్ని కోటీశ్వరులను చేయాలనుకుంటున్నందుకు పోవాల్నా, వేములవాడ, బాసర సరస్వతి, కాళేశ్వరం క్షేత్రం, భద్రాచలం రాముల వారి గుడిని అభివృద్ధి చేస్తున్నందుకు పోవాల్నా!?" అంటూ సీఎం రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. డబుల్ బెడ్‌రూం ఇస్తామని డబ్బా ఇళ్లు ఇచ్చాడని కేసీఆర్‌పై ధ్వజమెత్తారు. ఆనాడు బతుకమ్మ పేరిట ఇచ్చిన చీరెలను పొలాలకు కట్టుకున్నారని, నేడు సీతక్క నేతృత్వంలో ఇచ్చిన చీరలతో ఆడపడుచులు పాలపిట్టల్లా కనిపిస్తున్నారని వ్యాఖ్యానించారు. ప్రజల ఆశీర్వాదం ఉంటే ఎంత మందినైనా తొక్కుకుంటూపోతామని వ్యాఖ్యానించారు. రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో 15 ఎంపీ సీట్లు గెలిచి రాహుల్‌ను ప్రధాన మంత్రిని చేసుకుందామని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా.. ప్రతిపక్షాలను వంద కిలో మీటర్ల గొయ్యి తీసి పాతిపెడదామని అన్నారు. "ఎంపీ ఎన్నికల్లో, సర్పంచ్ ఎన్నికల్లో, జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కేసీఆర్‌ను ఓడించాం. వచ్చేసారి కూడా జెండా ఎగరేస్తాం" అని స్పష్టం చేశారు. 2024 నుంచి 2034 వరకు ప్రజా పాలన ఉంటుందని, నాడు వైఎస్సార్-డీఎస్‌ల మాదిరిగా ప్రస్తుతం తాను, మహేశ్ కుమార్ గౌడ్ నేతృత్వంలో పార్టీని మళ్లీ అధికారంలోకి తీసుకొస్తామని ధీమా వ్యక్తం చేశారు. 'ఔర్ ఏక్ బార్.. కాంగ్రెస్ సర్కార్' అంటూ బహిరంగ సభకు హాజరైన కార్యకర్తలతో నినాదాలు చేయించారు.

### శత్రువు పంచన చేరతావా!?

ఒక్క ఏడాది పదవి లేకపోతే కాంగ్రెస్ కార్యకర్తల గుండెల మీద తన్ని శత్రువు పంచన చేరతావా!? అంటూ మాజీ మంత్రి జీవన్ రెడ్డిపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఆయనకు పెద్ద మనిషి అని పిలిపించుకునే అర్హతా ఉందా!? అని ప్రశ్నించారు. "కాంగ్రెస్ పార్టీ ఏం తక్కువ చేసింది!? 14 సార్లు బీఫాం ఇచ్చింది. 11 సార్లు ఎమ్మెల్యే, ఒక్కోసారి ఎంపీ, ఎమ్మెల్సీ టికెట్ ఇచ్చి గెలిపించుకుంది. 40 ఏళ్లు నీ కోసం, నీ కుటుంబం కోసం కార్యకర్తలు వెన్నుగా నిలిచారు. లక్షలాది మంది కార్యకర్తలు రక్తాన్ని చెమటగా మార్చడం వల్ల మువ్వన్నెల జెండా ఎగిరింది. నీ నెత్తిమీద దరిద్రం ఉండి ఓడిపోతే.. ప్రజాపాలన పోవాల్నా!? వెనక్కి వెళ్లి పుట్టు పూర్వోత్తరాలు తవ్వితే నీ నిజ స్వరూపం తెలుస్తుంది. ఇందుకు మంత్రి తుమ్మల సజీవ సాక్ష్యం. ఆనాడు అన్నగారు ఎన్టీఆర్ భుజం తట్టి ఎమ్మెల్యే టికెట్ ఇచ్చి.. ఎక్సైజ్ శాఖ మంత్రిని చేస్తే నాదెండ్ల భాస్కర్ రావుతో జత కట్టి ఎన్టీఆర్‌కు వెన్నుపోటు పొడిచావు" అని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. నీకు సిగ్గు శరం ఉందా.. అని విమర్శించారు. కార్యక్రమంలో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, తుమ్మల నాగేశ్వర్‌రావు, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్‌గౌడ్, సీతక్క, వివేక్, లక్ష్మణ్‌కుమార్ పాల్గొన్నారు.

## కాళేశ్వరం మరమ్మత్తులకు పక్కా కార్యాచరణ



**ఎన్డీఎస్ఏ సూచనల మేరకు మరమ్మతులు.. లక్ష కోట్లు ఖర్చు చేసి లక్ష ఎకరాలకూ నీళ్లివ్వలేదు**

**కేసీఆర్ హయాంలోనే లీకేజీలు, కుంగుబాటు కూడా**

**మేడిగడ్డ వద్ద మీడియా సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి**

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** 'కాళేశ్వరం ప్రాజెక్టును గాలికి వదిలేయబోం. ఎన్డీఎస్ఏ సూచనల మేరకు మరమ్మతులు చేస్తాం. ప్రాజెక్టును పునరుద్ధరిస్తాం. మళ్లీ వినియోగంలోకి తెస్తాం. లక్ష కోట్లు పెట్టిన ప్రాజెక్టును గాలికి వదిలే ప్రసక్తి లేదు. అదే సమయంలో, ప్రాజెక్టులో అవినీతికి కారకులైన దోషులనూ వదిలిపెట్టేది లేదు' అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. కాళేశ్వరం అవినీతిపై వెనువెంటనే సీబీఐ విచారణ చేయకపోతే నిర్దిష్టమైన కార్యాచరణతో ముందుకెళతామని కేంద్రానికి తాము లేఖ రాశామని, దాంతో, సీబీఐ విచారణ ప్రారంభమవుతుందనే భయంతోనే హరీశ్ రావు, వినోద్‌కుమార్ హుటాహుటిన, రహస్యంగా ఢిల్లీకి వెళ్లారని వ్యాఖ్యానించారు. అక్కడ ఎవరెవరిని కలిశారు.. ఎవరెవరి కాళ్లు పట్టుకున్నారనే వివరాలను బయటపెట్టాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరం కేసుకు సంబంధించి న్యాయవాదులతో చర్చించడానికి వెళ్లామని చెబుతున్నారని, ఆ తీర్పును హైకోర్టు రిజర్వ్ చేసిందని, ఇంకా తీర్పు వెలువడలేదని, తీర్పు వెలువడకుండా కేసు ఏముందని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ బ్యారేజీ పునరుద్ధరణకు జరుగుతున్న పరీక్షలను మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్‌బాబు, వివేక్, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ఎన్‌డీఎస్‌ఏ చైర్మన్ అనిల్ జైన్, సమన్వయ కమిటీ చైర్మన్ కల్నల్ పరీక్షిత్ మెహ్రాతో కలిసి సోమవారం సీఎం రేవంత్ పరిశీలించారు. అక్కడే అధికారులతో సమీక్షించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై లక్ష కోట్లు ఖర్చు చేసినా లక్ష ఎకరాలకు కూడా నీళ్లు ఇవ్వలేదని తప్పుబట్టారు. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టుతో ఆర్థికంగా, రాజకీయంగా తమకు ఉపయోగం లేదనే రీడిజైనింగ్ పేరిట అవినీతికి తెరలేపారని ఆరోపించారు. "కేంద్రం నుంచి మంత్రులు ఎవరొచ్చినా కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందని, ఆ కేసును అప్పగిస్తే 48 గంటల్లో విచార ణ చేస్తామని, కేసీఆర్, హరీశ్ రావును అరెస్ట్ చేస్తామని ప్రకటించేవారు. గతంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి కూడా.. మీవల్ల కాదు.. మీకు విచారణ చేసే సామర్థ్యం లేదు.

మాకు అప్పగిస్తే 48 గంటల్లో అరెస్టు చేస్తామని అన్నారు. ఈ కేసును కేంద్రానికి అప్పగించి 9 నెలలైనా ఎందుకు స్పందిస్తలేరు? పదే పదే లేఖలు రాసినా ఎందుకు స్పందిస్తలేరు? వేల కోట్లు కొల్లగొట్టారని మీరే ఆరోపించి.. ఎందుకు చర్యలు తీసుకుంటలేదు!?" అని బీజేపీని నిలదీశారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై నియమించిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ 645 పేజీల నివేదికను ఇచ్చిందని, కేసీఆర్, హరీశ్ సహా 119 మంది అధికారులను బాధ్యులను చేసిందని, ఈ కేసులో వివిధ ఏజెన్సీలు, వివిధ రాష్ట్రాలు, వివిధ ఆర్థిక సంస్థల పాత్ర ఉందని, రాష్ట్ర సంస్థలు అయితే సంపూర్ణ విచారణ జరగదని సీబీఐకి అప్పగించాలని నిర్ణయం తీసుకున్నామని, 9 నెలలు కావస్తున్నా కేంద్రం చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. దాంతో, విచారణ చేయాలంటూ ఇటీవలే మళ్లీ లేఖ రాశామని తెలిపారు. ఈ నేపథ్యంలోనే, సీబీఐ విచారణను అడ్డుకోవడానికే హరీశ్, వినోద్ కుమార్ ఢి ల్లీకి వెళ్లారని, రహస్యంగా ఆర్ఎస్ఎస్‌ను కలిసి.. సీబీఐ విచారణ ప్రారంభించకుండా అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఒకవేళ, కేసుల కోసమే ఢిల్లీ వెళ్లి ఉంటే ముందుగా ప్రజలకు ఎందుకు చెప్పలేదని నిలదీశారు. మీడియా కనిపెట్టి.. ప్రకటన చేయడంతో కేసుల కోసం పోయినట్లు కథలు అల్లుతున్నారని ఆరోపించారు. నిజానికి, బీజేపీని ప్రసన్నం చేసుకొని సీబీఐ విచారణ జరపకుండా అడ్డుకోవడానికి వెళ్లారని మండిపడ్డారు. ఈ కేసులో బీజేపీ ప్రభుత్వంపై నిర్దిష్టమైన కార్యాచరణతో ముందుకెళతామన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు లేకపోతే నీళ్లు ఎక్కడి నుంచి వస్తున్నాయని హరీశ్ రావు ప్రశ్నిస్తున్నారని, శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు అన్నింటికీ ప్రాణవాయువని, ఎల్లంపల్లి, ఎస్సారెస్పీ వల్లే వరి దిగుబడి వస్తోందని వివరించారు.

### కేసీఆర్ అవినీతిని ప్రకృతే బయటపెట్టింది

కేసీఆర్ అహంకారాన్ని, అవినీతిని, దుర్మార్గమైన ఆలోచనను ప్రకృతి గుర్తించి బయటపెట్టిందని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. "ప్రచారార్భాటాలకు ఈ ప్రాజెక్టును వాడుకుని 2018లో అధికారంలోకి వచ్చారు. 2020లోనే లీకేజీ విషయాన్ని అధికారులు సూచించారు. దానిని పట్టించుకోలేదు. 2023లో మళ్లీ అదే ఆర్భాటం చేసి గద్దెనెక్కాలని ప్రయత్నం చేశారు. కేసీఆర్ అవినీతిని, అహంకారాన్ని ప్రకృతి గుర్తించి, ప్రకోపించడంతో మేడిగడ్డ కుంగిపోయింది. ప్రాజెక్టులో నీటిని నిల్వ చేస్తే ప్రమాదమని కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడే ఎన్డీఎస్ఏ స్పష్టం చేసింది. దానిపై ఎదురు దాడి చేశారు తప్పితే దిద్దుబాటు చర్యలు తీసుకోలేదు" అని వివరించారు. అప్పట్లో తాను, శ్రీధర్‌బాబు, రాహుల్ గాంధీ ఇక్కడికి వచ్చి అవినీతిని ప్రపంచానికి చెప్పడం జరిగిందన్నారు.

### నెల రోజుల ముందే డేట్ ఫిక్స్ చేసుకున్నాం

కాళేశ్వరం ప్రాజెక్టును ఈనెల 20న సందర్శించాలని నెల రోజుల ముందే తేదీని ఫిక్స్ చేసుకున్నామని, ఈ పర్యటనలో తమ బండారం, దోపిడీ బయటపడుతుందని గుర్తించి జగిత్యాలలో ఇదే రోజు సమావేశం పెట్టుకున్నారని మండిపడ్డారు. అతి తెలివితేటలతో ఆ సమావేశం పెట్టుకున్నారని విమర్శించారు. జగిత్యాలలో కేసీఆర్ సభ నేపథ్యంలో.. దానికి భయపడి సీఎం రేవంత్ రెడ్డి మేడిగడ్డ పర్యటన పెట్టుకున్నారంటూ సోషల్ మీడియాలో వస్తున్న విమర్శలకు ఆయన జవాబిచ్చారు.

## వరంగల్‌లో ఇద్దరు సబ్ రిజిస్ట్రార్ల అరెస్టు

**అవినీతి ఆరోపణలతో ఇటీవల ఏసీబీ తనిఖీలు**

**ఆధారాలు బయటపడడంతో రిమాండ్‌కు**

**ప్రజా దీవెన, హనుమకొండ :** అక్రమ రిజిస్ట్రేషన్లు, లంచాల ఆరోపణలపై వరంగల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఇటీవల తనిఖీలు నిర్వహించిన అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు సోమవారం ఇద్దరు సబ్ రిజిస్ట్రార్లను అదుపులోకి తీసుకున్నారు. వరంగల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఈ నెల 2న ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన ఏసీబీ అధికారులు.. కీలక పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. కార్యాలయంలో సుమారు 20 మంది అనధికార డాక్యుమెంట్ రైటర్లు, ఏజెంట్లు విధులు నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. అలాగే ఇద్దరు సబ్ రిజిస్ట్రార్లు దావులూరి ఆనంద్, జమలాపురం రామనర్సింహారావు ఇళ్లలో కూడా సోదాలు నిర్వహించి అనధికారిక నగదు, బంగారం నిల్వలను సీజ్ చేశారు. వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. వారి మొబైల్ ఫోన్లలో లభించిన రోజువారి వసూళ్లు, వాట్సాప్ చాట్‌లు, ఫోన్‌పే లావాదేవీల ఆధారంగా వారి అక్రమ వసూళ్ల దందా బయటపడడంతో ఏసీబీ అధికారులు నిందితులను అరెస్టు చేశారు. రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

## 23న క్యాబినెట్ సమావేశం

**'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా' ప్రారంభంపై చర్చ**

**పరిషత్ ఎన్నికలు, ఇద్దరు ఎమ్మెల్సీలు, ఆర్టీసీ సమ్మె, ఉద్యోగుల సమస్యలు, యాసంగి ధాన్యం సేకరణపైనా**

**మెట్రోరైలు మొదటి దశ స్వాధీనంపైనా చర్చించే చాన్స్**

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ఈ నెల 23న జరగనుంది. సచివాలయంలోని ఆరో అంతస్తులో గల క్యాబినెట్ మీటింగ్ హాల్‌లో మధ్యాహ్నం 3 గంటలకు సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సమావేశం ప్రారంభం కానుంది. సమావేశానికి అవసరమైన సమాచారంతో అందుబాటులో ఉండాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు సోమవారం జారీ చేసిన ఉత్తర్వుల్లో అన్ని శాఖల ముఖ్యకార్యదర్శులను ఆదేశించారు. ప్రస్తుతం రాష్ట్రంలో 99 రోజుల 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' కార్యక్రమం కొనసాగుతోంది. జూన్ 12న ముగియనున్న ఈ కార్యక్రమంలో భాగంగా జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రభుత్వం పలు నిర్ణయాలను ప్రకటించనుంది.

### క్యాబినెట్ భేటీలో చర్చించనున్న అంశాలు..

జూన్ 2న 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం'ను ప్రారంభించే అవకాశాలున్నాయి. ఈసారి బడ్జెట్‌లో ఈ పథకాన్ని ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టింది. దీనికి రూ.4 వేల కోట్లను కూడా కేటాయించింది. రాష్ట్రంలోని 1.15 కోట్ల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున జీవిత బీమా సౌకర్యాన్ని వర్తింపజేయాలని నిర్ణయించింది. ఈ పథకం ప్రారంభ సాధ్యాసాధ్యాలను క్యాబినెట్‌లో పరిశీలించనున్నారు.

మే నెలలో మండల పరిషత్, జిల్లా పరిషత్ ఎన్నికలు నిర్వహించే ఆలోచనలో ప్రభుత్వం ఉంది. ఇప్పటికే రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఓటర్ల తుది జాబితాను ఖరారు చేయాల్సిందిగా జిల్లా కలెక్టర్లను ఆదేశించింది. ఈ నేపథ్యంలో ఎన్నికల సన్నద్ధతపై చర్చించే అవకాశాలున్నాయి.

గవర్నర్ కోటా కింద ప్రభుత్వం ఎమ్మెల్సీలుగా ప్రతిపాదించిన కోదండరాం, అజారుద్దీన్‌లపై గవర్నర్ ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. సీఎం రేవంత్‌రెడ్డి.. గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లాను కలిసి ప్రతిపాదనలను ఆమోదించాలని కోరారు. ఈ అంశం చర్చకు రావొచ్చు.

ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలన్న అంశం కూడా క్యాబినెట్‌లో చర్చకు వచ్చే అవకాశముంది. ఇప్పటికే ఆర్టీసీ కార్మిక సంఘాల జేఏసీ ఈ నెల 22 నుంచి సమ్మెకు దిగుతామని ప్రకటించింది. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం, పీఆర్సీ, డీఏలను ప్రకటించడం వంటి అంశాలను జేఏసీ లేవనెత్తుతోంది. ఈ సమస్యలపై క్యాబినెట్ చర్చించవచ్చని సమాచారం.

ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు ప్రభుత్వానికి కొంత ఇబ్బందికరంగా మారాయి. పీఆర్సీ నివేదికను తెప్పించుకుని, ఫిట్‌మెంట్‌ను ప్రకటించాలని, పెండింగ్ డీఏలను విడుదల చేయాలంటూ ఉద్యోగ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలు చేపట్టాయి. ఇప్పటికే ప్రభుత్వం ఉద్యోగుల బిల్లుల క్లియరెన్స్‌కు ప్రతి నెలా రూ.700 కోట్ల చొప్పున నిధులు విడుదల చేస్తోంది. అయినా.. రిటైర్ అయిన ఉద్యోగులకు పూర్తి స్థాయి ప్రయోజనాలు అందడం లేదని సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఈ ఉద్యోగుల సమస్యలపై క్యాబినెట్ సమావేశంలో చర్చ జరుగుతుందని సంఘాల నేతలు చెబుతున్నారు. యాసంగి ధాన్యం సేకరణపై క్యాబినెట్ దృష్టి సారించనుంది. ధాన్యం, మొక్కజొన్నల సేకరణ ఎంత జరిగింది, ఇంకా రైతుల వద్ద ఎంత మేర ఉందన్న వివరాలను క్యాబినెట్ ఆరా తీయనుంది.

వడగళ్ల వానతో జరిగిన పంట నష్టాలపై క్యాబినెట్ చర్చించనుంది. నిజామాబాద్ వంటి జిల్లాల్లో వడగళ్ల వాన కురిసి చేతికొచ్చిన వరి ధాన్యాన్ని రైతులు నష్టపోయారు. కళ్లాలు, రహదారులపై ఆరబెట్టిన ధాన్యం తడిసి ముద్దయింది.రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన కుల సర్వే వివరాలను ప్రభుత్వం బయటపెట్టింది. కులాలవారీగా జనాభా, ఆయా కులాల చేతుల్లో ఉన్న భూమి, పేదరికం వంటి వివరాలను బహిర్గతం చేసింది. ఈ నేపథ్యంలో ప్రజల నుంచి వచ్చిన ఫీడ్‌బ్యాక్‌పై క్యాబినెట్ చర్చించనుంది. మెట్రో రైలు మొదటి దశ ప్రాజెక్టును ఎల్ అండ్ టీ నుంచి స్వాధీనం చేసుకోవడం, నిధుల చెల్లింపు అంశంతోపాటు కొత్తగా తీసుకురానున్న రోహిత్ వేముల వివక్ష నిరోధక చట్టంపై చర్చించే అవకాశాలున్నాయి.

# నువ్వు వెయ్యి జన్మలెత్తినా వెంట్రుక కూడా పీకలేవు

**పొద్దున లేస్తే కేసీఆర్ చావాలని అంటరా!**
**ఈ వెధవలు చావాలని పదేపదే అంటే కేసీఆర్ చస్తాడా?**
**ఇక్కడి దరిద్రం పోయేదాకా పనిచేస్తూనే ఉంటా**
**కాంగ్రెస్ హయాంలో కుంభకోణాలు తప్ప.. అభివృద్ధి లేదు**
**ఓట్లేసే ముందు ఆలోచించండని అప్పుడే చెప్పాను**
**తప్పు చేశామని ప్రజలు ఇప్పుడు బాధపడుతున్నారు**
**భూముల ధరలు అప్పుడెలా ఉండేవి? ఇప్పుడెలా ఉన్నాయి?**
**రైతుబంధుకు రాం రాం.. దళిత బంధుకు జై భీమ్**
**మూసీ వెంట గరీబోళ్లను ఏడిపిస్తున్నారు**
**బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే హైడ్రాను ఎత్తేస్తాం**
**జగిత్యాల సభలో కేసీఆర్.. బీఆర్ఎస్‌లో చేరిన జీవన్‌రెడ్డి**
**రాష్ట్రానికి పట్టిన శని పోవడానికే కేసీఆర్‌తో కలిశా: జీవన్‌రెడ్డి**
**కరీంనగర్, ఆదిలాబాద్, నిర్మల్ ప్రాంతాల్లోనూ జీవన్‌రెడ్డి ప్రభావం**



**ప్రజా దీవెన, హైదరాబాద్ :** "పొద్దున లేస్తే.. కేసీఆర్ చావాలె అంటరు. నువ్వు వెయ్యి జన్మలెత్తినా నేను చావను నా కొడకా! పిల్లి శాపానికి ఉట్టి తెగిపడతదా? ఈ వెధవలు చావాలంటే కేసీఆర్ చస్తడా? నాకు 72 ఏళ్లు వచ్చాయి.. జీవన్‌రెడ్డికి అంతకన్నా ఎక్కువ. మీ దీవెనలు మాకుంటే.. వయోభారం ఉన్నా సరే రాష్ట్రం కోసం పనిచేస్తాం. ఇక్కడి దరిద్రం పోయేవరకు, ఇది మా తెలంగాణ.. మేం గర్వంగా బతుకుతామని అన్నివర్గాల ప్రజలు మంచిగా బతికేదాకా చివరి శ్వాస వరకు పనిచేస్తూ దూసుకుపోదాం. జగిత్యాల యుద్ధం మీ వంతు.. తెలంగాణ యుద్ధం మా వంతు" అని బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అన్నారు. సోమవారం కాంగ్రెస్ సీనియర్ నేత టి.జీవన్‌రెడ్డి బీఆర్ఎస్‌లో చేరిన సందర్భంగా జగిత్యాలలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ మాట్లాడారు. కాంగ్రెస్ హయాంలో అన్నీ స్కామ్‌లే తప్ప.. ఎటువంటి అభివృద్ధి లేదని, అన్ని వర్గాలనూ మోసం చేశారని ఆరోపించారు.

బీఆర్ఎస్ పాలనలో మిషన్ భగీరథను ఐదేళ్లలో పూర్తిచేసి.. ప్రతి గ్రామానికీ, మారుమూల తండాలు, పల్లెలకు తాగునీరు అందించామని, ఇప్పుడెందుకు నీళ్లు రావడంలేదని ప్రశ్నించారు. "ఏడాదిలోపు 24 గంటలు కరెంటు ఇచ్చినం. ఈ దరిద్రులకు రాజ్యాన్ని అప్పగించే ముందు 20 వేల మెగావాట్ల విద్యుత్‌ను తెచ్చాం. అలాంటిది.. ఇప్పుడేమైంది? ఓట్లేసేటప్పుడు ఆలోచించమని చిలకలకు చెప్పినట్లు చెప్పిన. కొందరు విన్నరు.. కొందరు వినలేదు. ఇప్పుడు తప్పు చేశామని బాధపడుతున్నారు" అని కేసీఆర్ అన్నారు. బీఆర్ఎస్ 1.7 శాతం ఓట్ల తేడాతో మాత్రమే ఓటమి పాలైందని కేసీఆర్ అన్నారు. ఏం పరిపాలన చేస్తరో చెయ్యనీ, వాళ్లకు కూడా అవకాశం ఇవ్వాలని తాను మాట్లాడలేదని, బయటకు రాకుండా ఊరుకున్నానని తెలిపారు. ఈ పాలకులు ఎక్కడ చూసినా చిల్లర మాటలు తప్ప.. ఒక్కటైనా గొప్ప స్కీమ్ తెచ్చారా? అని ప్రశ్నించారు. అన్నింటా తెలంగాణను నంబర్‌వన్‌లో నిలిపామని, అలాంటి రాష్ట్రం ఇప్పుడేమైందని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణను అన్ని రంగాల్లో వెనకబాటుకు గురిచేశారని, సాగునీటి వనరుల్లేక రైతాంగం బతుకుదెరువు కోసం ఇతర చోట్లకు వలస వెళ్లే పరిస్థితి ఉండేదని, పాలమూరు జిల్లాలోని 90 శాతం యువత ముంబయికి పనుల కోసం వెళ్లేవారని గుర్తు చేశారు. గత పాలకుల వివక్ష కారణంగా అభివృద్ధికి నోచుకోని ఈ ప్రాంతాన్ని అభివృద్ధి వైపు నడిపించే ఉద్దేశంతోనే తెలంగాణ పార్టీ పెట్టి.. ఉద్యమించి రాష్ట్రాన్ని సాధించుకోగలిగామని తెలిపారు. అసెంబ్లీలో తెలంగాణ పదాన్ని వాడటమే నిషేధించిన పరిస్థితుల్లో.. రాష్ట్రాన్ని సాధించుకోవడమే కాకుండా తొలి పదేళ్లలో దేశంలోనే నంబర్ వన్‌గా నిలుపుకోగలిగామని అన్నారు.

### రైతు బంధుకు రాం రాం..!

"రైతు బంధుకు రాం రాం. దళిత బంధుకు జై భీం. ఒక్కసారి ఇయ్యాల్సిన రైతు బంధును నెలకోసారి ఒక్క ఎకరాకు ఇస్తున్నరంట! యాప్‌లతో యూరియా ఇస్తామంటున్నరు. దీంతో రైతుల కాళ్లలో వాపులొస్తున్నయి. ఇది ప్రభుత్వమా? ఏం రోగమొచ్చింది? కాంగ్రెస్ సిపాయిలు ఏం మాట్లాడింద్రు? ఇవాళ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎందుకు దిగజారిపోయింది? కేసీఆర్ ఉన్నపుడు రియల్ ఎస్టేట్.. భూములకు ఎంత విలువ ఉండేది? హైవే పక్కనుంటే 2, 3 కోట్లు, డాంబర్ రోడ్డుకు పక్కకుంటే ఎకరాకు కోటి. ఇప్పుడు రైతుల భూముల ధరలు పడిపోయినయి. రాష్ట్రంలో ఎవరితో మాట్లాడినా ఇదే బాధ. రైతాంగం అన్నింటికీ గోస పడుతోంది. మక్కలు కొనడం లేదు. బయట కొంటామంటున్నారు.. లోపల అధికారులను మాత్రం కొనొద్దని చెబుతున్నారు. బోనస్ ఇస్తామని బోగస్ మాట. చేనేత కార్మికులను కూడా అవస్థ పెడుతున్నారు. ఉద్యోగులకు 72శాతం పీఆర్సీ ఇచ్చాం. ఇప్పుడు 7శాతమన్నా పీఆర్సీ ఇచ్చారా? రిటైర్డ్ ఉద్యోగులకు ప్రభుత్వం ఇచ్చే బెనిఫిట్‌లు ఇవ్వడం లేదు. ఆటోడ్రైవర్లు బాధపడుతున్నారు" అని కేసీఆర్ అన్నారు. ఆనాడు కొన్న ట్రాక్టర్లకు ఇప్పుడు డీజిల్ పోసే గతి లేదని విమర్శించారు. అవసరమైతే ఎమ్మెల్యేల జీతాలు ఆపేసి గ్రామపంచాయతీకి డబ్బులివ్వాలని తాను సీఎంగా ఆదేశాలు జారీ చేశాని గుర్తు చేశారు. కాంగ్రెస్ హయాంలో పొద్దున లేస్తే దోపిడీ అని ఆరోపించారు. అందుకే జీవన్‌రెడ్డి కూడా 'కాంగ్రెస్ పోవాలి.. బీఆర్ఎస్ రావాలి' అంటున్నారని తెలిపారు. అన్ని వర్గాల జీవితాలు ఆగమైపోయాయని,. కచ్చితంగా మళ్లీ బీఆర్ఎస్ రావాలని అన్నారు.



### అధికారంలోకి రాగానే హైడ్రాను ఎత్తేస్తాం..

కాంగ్రెస్ ప్రభుత్వం పనికిమాలిన హైడ్రాను తీసుకువచ్చిందని కేసీఆర్ మండిపడ్డారు. ఆ పేరుతో భూములను కబ్జా పెట్టారని ఆరోపించారు. బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమని, రాగానే హైడ్రాను ఎత్తివేస్తామని, మొదటి సంతకం దానిపైనే చేస్తామని ప్రకటించారు. మూసీ వెంట ఉన్న గరీబోళ్లను కాంగ్రెస్ సర్కారు ఏడిపిస్తోందని మండిపడ్డారు. మూసీ ప్రాజెక్టు అయ్యేది కాదన్నారు. ఎటు చూసినా దోపిడీ, గూండాగిరి, అరాచకత్వంతో కాంగ్రెస్ వెలుతోందని దుయ్యబట్టారు. ప్రజాసంక్షేమం లేదని, ఇరిగేషన్ ప్రాజెక్టులను పండబెట్టారని ధ్వజమెత్తారు. తమ హయంలో కరెంటు మోటార్లకు మీటర్లు పెట్టాలని మోదీ సర్కారు ఒత్తిడి తీసుకువచ్చినా.. మీటర్లు పెట్టలేదని కేసీఆర్ తెలిపారు. రాష్ట్రానికి వచ్చే ఆదాయం రూ.30 వేల కోట్లు వదులుకున్నామని గుర్తు చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ సర్కారు ఆ రూ.30 వేల కోట్లకు ఆశపడి సంతకం పెట్టివచ్చిందని, త్వరలోనే కరెంటు మోటార్లకు మీటర్లు పెట్టడం ఖాయమని అన్నారు. దానిపై ప్రజలు యుద్ధం చేయాలని పిలుపునిచ్చారు. గొర్రెలు, చేపల పథకం బంద్ అయిందని, ఇంట్లో ఆడపిల్లలకు మహాలక్ష్మి కింద రూ.2500 ఇస్తామని మోసం చేశారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీలు ఎక్కడ పోయాయని ప్రశ్నించారు.

### జీవన్‌రెడ్డి గుండె ధైర్యం ఉన్న వ్యక్తి..!

"జీవన్‌రెడ్డి గుండె ధైర్యం ఉన్న వ్యక్తి. తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తు కోసం అందరినీ సైన్యంలా వెంట తీసుకొని బీఆర్ఎస్‌లో చేరారు. జీవన్‌రెడ్డి, నేను 40 ఏళ్లుగా స్నేహితులం. చాలాకాలం ఇద్దరం కలిసి పనిచేశాం. తన ప్రాంత అభివృద్ధి కోసం పాటుపడ్డ ఆయన ఎందరికో ఆదర్శం" అని కేసీఆర్ అన్నారు. జగిత్యాల, పాత కరీంనగర్ జిల్లా వ్యాప్తంగానే కాకుండా.. ఆదిలాబాద్, నిర్మల్ ప్రాంతాల్లోనూ జీవన్‌రెడ్డి ప్రభావం ఉంటుందని తెలిపారు. జగిత్యాలను, కరీంనగర్‌ను ఇక్కడివారు చూసుకోవాలని, జీవన్‌రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా పనిచేయాలని ఆకాంక్షించారు. జీవన్‌రెడ్డిని బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమిస్తున్నానని ప్రకటించారు. ప్రజల మంచిని కోరే ప్రతి ఒక్కరూ ఒక్కటి కావాలని, మళ్లీ తెలంగాణ పునర్నిర్మాణ యజ్ఞం ప్రారంభం కావాలని అన్నారు. జగిత్యాల జైత్రయాత్రనే రాజకీయ పునరేకీకరణ శక్తిగా మారాలని పిలుపునిచ్చారు. జీవన్‌రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రానికి పట్టిన శని విరగడయ్యేందుకే తాను కేసీఆర్‌తో కలిశానన్నారు. నాలుగు దశాబ్దాలు కాంగ్రెస్ కోసం పని చేశానని, చివరి 20 నెలలు ఉసురు పోసుకున్నారని మండిపడ్డారు. కేసీఆర్ రెండు పర్యాయాలు ముఖ్యమంత్రిగా తెలంగాణను ఆదర్శంగా తీర్చిదిద్దారని కొనియాడారు. కాంగ్రెస్ ఏ కార్యక్రమం చేపట్టినా విఫలమైందన్నారు. తెలంగాణ పునర్నిర్మాణం కేసీఆర్‌తో సాధ్యమని అన్నారు. ఈ సభకు బీఆర్ఎస్ కీలక నేతలు కేటీఆర్, హరీశ్‌రావు హాజరు కాలేదు. హరీశ్‌రావు ఢిల్లీకి వెళ్లగా, కేటీఆర్ వడదెబ్బ, స్వల్ప అస్వస్థత కారణంగా హాజరు కాలేలేదని తెలుస్తోంది.

# కాళేశ్వరంపై ఎలా ముందుకెళదాం?

**ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపులపై ఏం చేద్దాం?..**

**ఢిల్లీలో సుప్రీం న్యాయవాదులతో హరీశ్ బృందం భేటీ**

**జగిత్యాల సభకు హరీశ్ దూరంపై రాజకీయ వర్గాల్లో చర్చ**

**ప్రజా దీవెన, న్యూఢిల్లీ :** కాళేశ్వరంపై ఎలా ముందుకు వెళదాం? ఎమ్మెల్యేల ఫిరాయింపుపై ఏం చేద్దాం? అనే అంశాలపై సుప్రీంకోర్టు న్యాయ నిపుణులతో మాజీ మంత్రి హరీశ్ రావు నేతృత్వంలోని బీఆర్ఎస్ బృందం సుదీర్ఘంగా చర్చించింది. కాళేశ్వరం కమిషన్‌పై ఈ నెల 22న హైకోర్టు తుదితీర్పు రానున్న నేపథ్యంలో హరీశ్, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర సోమవారం మధ్యాహ్నం ఢిల్లీకి వచ్చారు. తొలుత సుప్రీంకోర్టు న్యాయవాది, ఏవోఆర్ మోహిత్ రావుతో గంటపాటు భేటీ అయ్యారు. అనంతరం సుప్రీం సీనియర్ న్యాయవాది శేషాద్రి నాయుడుతోనూ ముగ్గురు నేతలు సమావేశమయ్యారు. తర్వాత మరో సీనియర్ న్యాయవాది ఆర్యమ సుందరంతో వివిధ అంశాలపై మంతనాలు జరిపారు. కోర్టు తీర్పు బీఆర్ఎస్ కు వ్యతిరేకంగా వస్తే, తదుపరి అడుగు ఎటు వేయాలన్నదే ఈ భేటీలో ప్రధాన అజెండాగా మారింది. తీర్పులోని లోపాలను ఏ విధంగా సవాల్ చేయాలి? న్యాయపోరాటాన్ని ఏ ప్రాతిపదికన ముందుకు తీసుకెళ్లాలి? అనే అంశాలపై మేధోమథనం సాగింది. సుప్రీంకోర్టులో గతంలో వెలువడిన తీర్పులు, రాజ్యాంగబద్ధమైన నిబంధనలను ఉటంకిస్తూ ఏయే అంశాలపై గట్టిగా వాదించవచ్చుననేది చర్చించారు. హైకోర్టు తీర్పు వెలువడిన వెంటనే ఎంత వేగంగా స్పెషల్ లీవ్ పిటిషన్ (ఎస్ఎల్పీ) దాఖలు చేయాలి? అందుకు పత్రాలను ఎలా సిద్ధం చేసుకోవాలి? అనే దానిపై న్యాయ నిపుణులు దిశానిర్దేశం చేశారు. తీర్పు పార్టీకి అనుకూలంగా వస్తే రాష్ట్ర ప్రభుత్వం తన వంతు ప్రయత్నాలు చేసే అవకాశం ఉందనే అంశంపైనా కీలకంగా చర్చ జరిగింది. ప్రభుత్వం సుప్రీంకోర్టులో 'కెవియట్' దాఖలు చేస్తే, తమ వాదన వినకుండా స్టే ఇవ్వకూడదని కోరేందుకు సిద్ధమవుతోంది. ఇక బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి ఫిరాయించిన 10 మంది ఎమ్మెల్యేల అంశంపైనా సుప్రీం న్యాయ నిపుణుల తో బీఆర్ఎస్ బృందం చర్చించింది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు అనుకూలంగా స్పీకర్ నిర్ణయం తీసుకోవడాన్ని ఇటీవలే హైకోర్టులో బీఆర్ఎస్ సవాల్ చేసింది. ఏప్రిల్ 16న విచారించిన హైకోర్టు ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ చేసింది. మే 6లోగా కౌంటర్ పిటిషన్లు దాఖలు చేయాలని ఆదేశించింది. ఈ నేపథ్యం లో ఎమ్మెల్యేలు ఏఏ అంశాలతో కౌంటర్ దాఖలు చేసే అవకాశం ఉంది? కోర్టులో ఎటువంటి వాదనలు వినిపించాలి? అనే అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. రాజ్యాంగంలోని 10వ షెడ్యూల్, గతంలో ఉన్నత న్యాయస్థానాలు ఇచ్చిన తీర్పుల ఆధారంగా చర్చ సాగినట్లు సమాచారం. గతంలో మణిపూర్, గోవా కేసుల్లో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులను న్యాయ నిపుణులు ప్రస్తావించినట్లు తెలిసింది. కర్ణాటక, మహారాష్ట్ర రాజకీయ సంక్షోభాల సమయంలో సుప్రీంకోర్టు అనుసరించిన వైఖరిని బీఆర్ఎస్ నేతలు న్యాయవాదులకు వివరించినట్లు సమాచారం. ఇప్పటికే సుప్రీంకోర్టు మార్గదర్శకాలు జారీ చేసిందని, స్పీకర్ కోర్టు నిర్ణయం తెలిపిందని, హైకోర్టుకు వేసవి సెలవులు ముగిశాక కీలక ఆదేశాలు వెలువడే అవకాశం ఉందని బీఆర్ఎస్ బృందానికి న్యాయ నిపుణులు భరోసా ఇచ్చినట్లు తెలిసింది. బీఆర్ఎస్ బృందం రాత్రికి తిరిగి హైదరాబాద్‌కు చేరింది.

### చట్టపరమైన అంశాల కోసమే ఢిల్లీకి..: ఎంపీ వద్దిరాజు

కాళేశ్వరం, ఎమ్మెల్యేల ఫిరాయింపుల కేసులపై న్యాయ నిపుణులు శేషాద్రి నాయుడు, ఆర్యమ సుందరంలను కలిసేందుకే తాము ఢిల్లీకి వచ్చామని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర స్పష్టతనిచ్చారు. రైతన్నలకు రైతు భరోసా అందకపోవడం, మొక్కజొన్న కొనుగోళ్లలో జాప్యం, యూ రియా కొరతపై హరీశ్‌రావు ప్రశ్నిస్తే.. సమాధానం చెప్పలేక మంత్రి తుమ్మల వ్యక్తిగత విమర్శలకు దిగడం విచారకరమన్నారు. కేటీఆర్, హరీశ్‌రావులను ఉద్దేశించి తుమ్మల, అడ్లూరి లక్ష్మణ్, ఎంపీ చామల చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. సోమవారం ఢిల్లీలో మీడియాతో ఆయన మాట్లాడారు. కేసీఆర్ సభ రోజే సీఎం రేవంత్ రెడ్డి కాళేశ్వరం సందర్శనకు వెళ్లడం వెనుక రాజకీయ దురుద్దేశాన్ని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. డీలిమిటేషన్ బిల్లును వ్యతిరేకిస్తూనే కేంద్ర మంత్రి ఇంట్లో విందుకు హాజరైన ముఖ్యమంత్రికి, కాంగ్రెస్ నేతలకే 'డబుల్ గేమ్', 'మ్యాచ్ ఫిక్సింగ్' రాజకీయాలు అలవాటు అని ఆయన ఎద్దేవా చేశారు.

### బీఆర్ఎస్‌లో ముసలంతోనే హరీశ్ ఢిల్లీ పర్యటన: చామల

ప్రజా ఆశీర్వాద సభ పేరిట జగిత్యాలలో సోమవారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సభకు హరీశ్ దూరంగా ఉండటం చర్చనీయాంశంగా మారింది. కొంతకాలంగా హరీశ్‌ను పార్టీకి దూరం పెడుతున్నారని, అందులో భాగంగానే జగిత్యాల సభకు ఆయన్ను దూరం చేశారన్న ప్రచారం జోరుగా సాగుతోంది. ఈ క్రమంలో... బీఆర్ఎస్ పార్టీలో ముసలం మొదలైందని, అందుకే హరీశ్ రావు ఢిల్లీ పర్యటనకు వచ్చారని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. కేసీఆర్ ఏడాది తర్వాత బయటకు వస్తుంటే, హరీశ్ రావు ఢిల్లీకి వెళ్లడం వెనుక పెద్ద వ్యూహమే ఉందని, ఆయన అక్కడ ఎవరిని కలిశారో త్వరలోనే బయటపడుతుందని పేర్కొన్నారు. హరీశ్ రావు భవిష్యత్తు ప్రణాళికలపై ప్రజలకు స్పష్టమైన అవగాహన ఉందన్నారు. కేసీఆర్ ఇంటికి జీవన్ రెడ్డి వచ్చినప్పుడూ హరీశ్ రావు అక్కడ కనిపించలేదని సందేహం వ్యక్తం చేశారు.

# వాతావరణం అనుకూలించక సమస్య

### హుబ్లీ వెళ్లాల్సిన విమానం బెంగళూరుకు మళ్లింపు

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** హైదరాబాద్ నుంచి హుబ్లీ వెళుతున్న ఫ్లై 91 విమానాన్ని బెంగళూరుకు దారి మళ్లించారు. వాతావరణం అనుకూలించకపోవడంతో విమానం గాల్లో ఉండగానే సాంకేతిక సమస్య ఎదురైనట్టు అధికారులు వెల్లడించారు. దీంతో విమానాన్ని దారి మళ్లించాల్సిన పరిస్థితి వచ్చిందని, విమానంలోని ప్రయాణికులంతా సురక్షితంగానే ఉన్నారని తెలిపారు. ఆదివారం రోజు సాంకేతిక సమస్యల వల్ల విమానం మూడు గంటలపాటు గాల్లోనే చక్కర్లు కొట్టింది. ఈ ఘటనతో ప్రయాణికులు భయాందోళనల కు గురయ్యారు. కొందరు భయంతో బిగ్గరగా ఏడుస్తూ, క్షేమంగా కిందకు దిగాలని ప్రార్థనలు చేశారు. ఆదివారం సాయంత్రం 3.30 గంటల సమయంలో హైదరాబాద్ నుంచి బయల్దేరింది. అది 4.30కి హుబ్లీ చేరుకోవాలి. కానీ వాతావరణం అనుకూలించకపోవడంతో దాన్ని బెంగళూరుకు దారి మళ్లించాల్సి వచ్చిందని సంబంధిత అధికారులు తెలిపారు. ఆ తర్వాత బెంగళూరు నుంచి తిరిగి సాయంత్రం 6.30కు ప్రారంభమైంది. హుబ్లీ చేరుకునేసరికి రాత్రి 11 గంటలు అయ్యింది. 22 మంది ప్యాసింజర్లు సురక్షితంగా ఉన్నారని అధికారులు వెల్లడించారు. ఇదిలాఉండగా, వాతావరణ పరిస్థితుల వల్ల ముంబయి నుంచి కొల్హాపూర్‌కు వెళ్లాల్సిన మరో విమానాన్ని గోవాకు మళ్లించారు. విమానంలో సమస్య ఏం లేదు, ఇందులోని ప్రయాణికులంతా సురక్షితంగా ఉన్నారని సంబంధిత అధికారులు తెలిపారు.

# గడ్డపోతారం పారిశ్రామికవాడలో అగ్నిప్రమాదం

### ఎరిత్రో ఫార్మా పరిశ్రమలో రియాక్టర్ పేలుడు



**ప్రజా దీవెన, హైదరాబాద్ :** సంగారెడ్డి జిల్లాలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. గడ్డపోతారం పారిశ్రామికవాడలో ఉన్న ఎరిత్రో ఫార్మా పరిశ్రమలో అకస్మాత్తుగా రియాక్టర్ పేలుడు సంభవించింది. ఈ ఘటనతో ఒక్కసారిగా మంటలు పరిసర ప్రాంతాలను ఆవరించాయి. పేలుడు తీవ్రత ఎక్కువగా ఉండటంతో సమీప ప్రాంతాల ప్రజలు భయాందోళనకు గురయ్యారు. దట్టమైన పొగ పరిశ్రమ పరిసరాల్లో వ్యాపించింది. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని మంటలను అదుపు చేసే ప్రయత్నాలు ప్రారంభించారు. పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి పలు ౣర్ ఇంజిన్లు రంగంలోకి దిగాయి. పేలుడు కారణంగా ఎవరైనా గాయపడినారా లేదా అన్నది ఇంకా స్పష్టంగా తెలియరాలేదు. పేలుడు ఎలా జరిగింది, రియాక్టర్‌లో ఏవైనా సాంకేతిక లోపాలున్నాయా అనే దానిపై అధికారులు దర్యాప్తు ప్రారంభించారు. పరిశ్రమలో భద్రతా ప్రమాణాలు పాటిస్తున్నారా? లేదా అనే అంశంపైనా కూడా విచారణ జరుగుతోంది. ఈ ఘటనతో గడ్డపోతారం పారిశ్రామికవాడలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అధికారులు ప్రజలను అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# ప్రతిష్టంభనలో 'యుద్ధం'

## రేపు ముగియనున్న కాల్పుల విరమణ ఒప్పందం గడువు



**వాషింగ్టన్/ టెహ్రాన్ ఏప్రిల్ 20:** అమెరికా–ఇరాన్ మధ్య రెండో దఫా చర్చలపై సందిగ్ధత కొనసాగతోంది. చర్చల కోసం ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ నేతృత్వంలో తమ ప్రతినిధులు పాకిస్థాన్‌కు వెళ్లారని ట్రంప్ సోమవారం తెలిపారు. 'వాళ్లు (ఇరాన్) చర్చలకు రావటంలేదని ప్రకటించినప్పటికీ వస్తారనే ఆశిస్తున్నా. అక్కడికి వాళ్లు రావాలి. మేం ఒప్పందం చేసుకోవాలి. వాళ్లు చర్చలకు రాకపోయినా మంచిదే. ప్రస్తుత ఒప్పందం ముగిసిన వెంటనే ఇరాన్‌పై బాంబుల వర్షం కురిపిస్తాం' అని ట్రంప్ హెచ్చరించారు. ట్రంప్ వైఖరిని నిరసించిన ఇరాన్.. షరతులతో చర్చలు సాగవని, తాము చర్చలకు వచ్చే ప్రసక్తే లేదని తేల్చి చెప్పింది. దీంతో రెండో దఫా చర్చలు కొనసాగుతాయా.. లేదా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రెండు దేశాల మధ్య కుదిరిన తాత్కాలిక కాల్పుల విరమణ ఒప్పందం గడువు బుధవారంతో ముగుస్తుంది.

### హోర్ముజ్‌లో ఇరాన్ నౌక స్వాధీనం

చర్చలపై ప్రతిష్టంభన నేపథ్యంలో హోర్ముజ్ జలసంధిలో యుద్ధ వాతావరణం నెలకొంది. కొద్దిరోజులుగా ఇరాన్ నౌకాశ్రయాలను అమెరికా నౌకాదళం దిగ్బంధించి.. ఇరాన్ నౌకలను అరేబియా సముద్రంలోకి రాకుండా వెనక్కు తిప్పి పంపుతోంది. ఆదివారం మరో అడుగు ముందుకేసి ఇరాన్‌కు చెందిన సరుకు రవాణా నౌక తౌష్కను బలప్రయోగం ద్వారా స్వాధీనం చేసుకుంది. ఇరాన్ నుంచి బయలుదేరిన తౌష్క నౌక అమెరికా నిర్బంధాన్ని లెక్కచేయకుండా హోర్ముజ్‌ను దాటేందుకు ప్రయత్నించింది. అమెరికా నేవీకి చెందిన యుద్ధ నౌకలు దానిని ఆపేందుకు ప్రయత్నించినా ఆగకుండా ఒమన్ గల్ఫ్‌లోకి ప్రవేశించింది. ఆరు గంటలపాటు కొనసాగిన హైడ్రామా తర్వాత.. చివరకు అమెరికా నేవీ సిబ్బంది హెలికాప్టర్ ద్వారా తౌష్కపై దిగి కాల్పులు జరిపి తమ అధీనంలోకి తీసుకున్నారు. తౌష్కలోని ఇంజన్ గది తలుపులు పేల్చివేసి ఆ నౌకను నియంత్రణలోకి తీసుకున్నట్లు ట్రంప్ ప్రకటించారు. అమెరికా చర్యకు ప్రతీకారంగా ఐఆర్‌జీసీ ఎదురు దాడులు మొదలుపెట్టినట్లు సమాచారం. అమెరికా యుద్ధ నౌకలపై డ్రోన్లతో దాడులు చేసినట్లు తెలిసింది. తౌష్కను అమెరికా స్వాధీనం చేసుకొన్న కొద్దిసేపటికే ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్.. పాకిస్థాన్ ప్రధాని షరీఫ్‌కు ఫోన్‌చేసి మాట్లాడారు. రెండు దేశాల విదేశాంగ మంత్రులు కూడా ఫోన్లో చర్చలు జరిపినట్లు ఇరాన్ మీడియా వెల్లడించింది. అమెరికాతో ఇకపై చర్చలు ఉండవని ఆ దేశ అధికార వార్తా సంస్థ ఇర్నా తెలిపింది. ఫిబ్రవరి 28న ప్రారంభమైన యుద్ధంలో ఇప్పటివరకు ఇరాన్‌లో 3,375 మంది, లెబనాన్‌లో 2,290 మంది, ఇజ్రాయెల్‌లో 23 మంది మరణించారు. 13మంది అమెరికా సైనికులు కూడా ప్రాణాలు కోల్పోయారు.

### చర్చలకు పోర్టుల నిర్బంధమే అడ్డు..


రెండో దఫా చర్చలకు హోర్ముజ్‌పై అమెరికా నిర్బంధమే అడ్డుగా ఉందని ట్రంప్‌కు పాకిస్థాన్ సైన్యాధ్యక్షుడు అసిమ్ మునీర్ చెప్పినట్లు సమాచారం. ట్రంప్‌తో మునీర్ సోమవారం ఫోన్‌లో మాట్లాడారని పాక్ అధికార వర్గాలు తెలిపాయి. ఇరాన్ నౌకాశ్రయాల దిగ్బంధనాన్ని తొలగిస్తే ఆ దేశం చర్చలకు వచ్చే అవకాశం ఉందని మునీర్ చెప్పగా, ఆ విషయాన్ని పరిశీలిస్తానని ట్రంప్ హామీ ఇచ్చినట్లు సమాచారం. కాగా, అమెరికా– ఇరాన్ మధ్య ఎలాంటి శాంతి ఒప్పందం కుదిరినా.. హోర్ముజ్ జలసంధిలో టోల్ ఫీజు వసూలు చేయకుండా, స్వేచ్ఛాయుత నౌకా రవాణాకు అవకాశం ఉండాలని బ్రిటన్ విదేశాంగ మంత్రి యెవెట్టీ కూపర్ అన్నారు. హోర్ముజ్ అంతర్జాతీయ జలమార్గమని, దానిలో ఆంక్షలు విధించే అధికారం ఎవరికీ లేదని చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ ప్రకటించారు. ఇదిలా ఉండగా జలసంధిలో భారతీయ నౌకలపై ఇరాన్ బలగాలు కాల్పులు జరిపిన ఘటనపై దర్యాప్తు జరుపుతున్నట్లు ఆ దేశ విదేశాంగ శాఖ ప్రతినిధి ఎస్మాయెల్ బఘే సోమవారం తెలిపారు.

### మళ్లీ పెరిగిన చమురు ధరలు

హోర్ముజ్ జలసంధిలో వాణిజ్య నౌకలపై కాల్పులు, ఇరాన్ నౌకను అమెరికా స్వాధీనం చేసుకోవటం వంటి ఘటనలతో చమురు ధరలు సోమవారం దాదాపు 7 శాతం పెరిగాయి. ప్రపంచవ్యాప్తంగా ముడి చమురు ధరలకు బెంచ్‌మార్క్‌గా ఉన్న బ్రెంట్ ముడి చమురు ధర బ్యారెల్‌కు 90.40 డాలర్ల నుంచి 94.69 డాలర్లకు పెరిగింది.

# ట్రంప్ సుంకాలు.. తిరిగి చెల్లింపులు షురూ!

## సుప్రీంకోర్టు తీర్పుతో అమెరికా సర్కారు చర్యలు



**వాషింగ్టన్, ఏప్రిల్ 20:** అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వసూలు చేసిన సుంకాల తిరిగి చెల్లింపు ప్రక్రియ ప్రారంభమైంది. ఆయన విధించిన సుంకాలు చెల్లవని, అవి రాజ్యాంగ విరుద్ధమని అమెరికా సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో వివిధ సంస్థల నుంచి వసూలు చేసిన సుంకాల సొమ్మును తిరిగి చెల్లించే ప్రక్రియను మొదలుపెట్టారు. అమెరికా కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ (సీబీపీ) విభాగం ఇందుకోసం కొత్తగా ఆన్‌లైన్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకొచ్చింది. సోమవారం ఉదయం నుంచి దిగుమతిదారులు, వారి బ్రోకర్లు రిఫండ్లకు సంబంధించిన దరఖాస్తులను సమర్పించవచ్చు. అమెరికా చరిత్రలో ఇది అతిపెద్ద రిఫండ్ ప్రక్రియగా నిలవనుంది. గత ఏడాది ట్రంప్ వివిధ దేశాలపై ఎడాపెడా సుంకాలు విధించిన సంగతి తెలిసిందే. అయితే, 1977 నాటి అత్యవసర అధికారాల చట్టం కింద ట్రంప్ ఈ సుంకాలను విధించడం రాజ్యాంగ విరుద్ధమని ఈ ఏడాది ఫిబ్రవరి 20న సుప్రీంకోర్టు 6–3 మెజారిటీతో తీర్పు ఇచ్చింది. పన్నులు విధించే అధికారం కాంగ్రెస్‌కు మాత్రమే ఉంటుందని స్పష్టం చేసింది. సుంకాలు చెల్లుబాటు కాకపోవడంతో ఆ మొత్తం రిఫండ్ చేయాలని కోర్టు ఆదేశించింది. సుంకాలను చెల్లించిన వ్యాపార సంస్థలు, దిగుమతిదారులు ఈ రిఫండ్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. ట్రంప్ వెలువరించిన ఉత్తర్వుల అనంతరం 3.30 లక్షల మంది దిగుమతిదారులు దాదాపు 166 బిలియన్ డాలర్లను సుంకాల రూపంలో చెల్లించారు. ఇందులో 56,497 మంది దిగుమతిదారులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. వారికి వడ్డీతో కలిపి సుమారు 127 బిలియన్ డాలర్లు ప్రస్తుతం వాపసు ఇవ్వడానికి ట్రంప్ సర్కారు సిద్ధమవుతోంది.

# నేడు ప్రధాని మోదీ ప్రారంభిస్తారనగా..

## రాజస్థాన్ రిఫైనరీలో అగ్ని ప్రమాదం

**జైసల్మేర్, ఏప్రిల్ 20:** రాజస్థాన్‌లోని బలోత్రా జిల్లా పచపద్రలోని హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (హెచ్‌పీసీఎల్), రాజస్థాన్ ప్రభుత్వ భాగస్వామ్యంతో నిర్మించిన 'రిఫైనరీ–కం పెట్రో కెమికల్ కాంప్లెక్స్'లో సోమవారం భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. మంగళవారం ప్రధాని మోదీ.. ఈ రిఫైనరీని ప్రారంభించి, జాతికి అంకితం చేయాల్సి ఉండగా ఈ ఘటన జరిగింది. దీంతో, ప్రధాని రాజస్థాన్ పర్యటన వాయిదా పడింది. ప్రమాదం ఎలా జరిగింది? అన్న విషయమ్మీద ఇంకా అధికారిక సమాచారమేదీ వెలువడలేదు. అయితే ప్రధాన రిఫైనరీలో సాంకేతిక లోపం తలెత్తడంతో క్రూడ్ డిస్టిలేషన్ యూనిట్ (సీడీయూ), వ్యాక్యూమ్ డిస్టిలేషన్ యూనిట్ (వీడీయూ)ల సమీపంలో మధ్యాహ్నం 2గంటలకు భారీ పేలుడు సంభవించింది. రిఫైనరీ వర్గాల సమాచారం ప్రకారం పేలుడు,అగ్ని ప్రమాద ఘటనల్లో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. ఎవ్వరూ గాయపడలేదు. కాగా దేశంలో పెట్రో కెమికల్ కాంప్లెక్స్‌తో కలిపి నిర్మించిన మొట్టమొదటి రిఫైనరీ ఇదే. దీని నిర్మాణానికి 79,459 కోట్లు వెచ్చించారు.

# జపాన్‌లో భారీ భూకంపం

## రిక్టర్ స్కేల్‌పై 7.4గా నమోదు.. సునామీ హెచ్చరిక జారీ



**టోక్యో :** జపాన్‌లో భారీ భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేల్‌పై 7.4గా నమోదైంది. దీంతో సునామీ హెచ్చరిక జారీ చేశారు. భూ ప్రకంపనల తీవ్రత కారణంగా వందల కిలోమీటర్ల దూరంలో ఉన్న టోక్యో వరకు పెద్ద భవనాలు కంపించాయి. మూడు మీటర్ల అంటే సుమారు 10 అడుగుల ఎత్తు వరకు అలలు ఎగసిపడే అవకాశం ఉందని జపాన్ వాతావరణ సంస్థ సునామీ హెచ్చరిక జారీ చేసింది. తొలి సునామీ అలలు వెంటనే ఉత్తర తీరాన్ని చేరుకోవచ్చని వాతావరణ సంస్థ తెలిపింది. సునామీ అలలు పదేపదే తాకే అవకాశం ఉందని.. హెచ్చరికను ఉపసంహరించుకునే వరకు జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచించారు. సంక్షోభ నిర్వహణ బృందాన్ని ఏర్పాటు చేసినట్లు ప్రధానమంత్రి కార్యాలయం తెలిపింది. ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించారు. అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

# చమురు ధరలు దిగిరావచ్చు

## యూఎస్ ఇంధన శాఖ మంత్రి క్రిస్‌రైట్

**వాషింగ్టన్ :** యూఎస్, ఇరాన్ మధ్య రాజీ కుదరకపోవచ్చన్న భయాలతో చమురు ధరల మళ్లీ పెరగడం మొదలెట్టాయి. ఈ నేపథ్యంలో అమెరికా ఇంధన శాఖ మంత్రి క్రిస్‌రైట్ కీలక వ్యాఖ్యలు చేశారు. యూఎస్‌లో ఇంధన ధరలు ఇప్పటికే గరిష్ఠ స్థాయికి చేరుకున్నాయని అన్నారు. అయితే, వచ్చే ఏడాది వరకూ గ్యాలన్ పెట్రోల్ ధరలు 3 డాలర్లకు పైబడే ఉండవచ్చని అన్నారు. 'ధరలు ఇప్పటికే పతాకస్థాయికి చేరుకున్నాయి. కాబట్టి ఇక తగ్గడం మొదలు కావచ్చు. ఈ ఏడాది చివర్లో లేదా వచ్చే ఏడాదికి కానీ ధరలు దిగిరాకపోవచ్చు' అని తాజాగా ఒక మీడియా సంస్థ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పేర్కొన్నారు. యుద్ధానికి ముగింపు పడితే ధరలు సహజంగానే తగ్గుముఖం పడతాయని అన్నారు. ప్రభుత్వ వర్గాలు మాత్రం ఇందుకు భిన్నమైన వాదనను వినిపిస్తున్నాయి. ఈ ఎండాకాలంలోనే ధరలు దిగొచ్చే అవకాశం ఉందని యూఎస్ ఆర్థిక మంత్రి స్కాట్ బెసెంట్ చెబుతున్నారు. గ్యాలన్ పెట్రోల్ ధర 3 డాలర్ల కంటే దిగువకు చేరుకుంటుందని అన్నారు. ప్రస్తుతం యూఎస్‌లో సగటు పెట్రోల్ ధర గ్యాలన్‌కు 4 డాలర్లుగా ఉంది. అమెరికాలో ఇంధన ధరలు పెరగడంతో ట్రంప్ ప్రభుత్వానికి రాజకీయంగా ఎదురుగాలులు వీస్తున్నాయి. ప్రస్తుతం చట్టసభల్లో అధికార రిపబ్లికన్ పార్టీకి స్వల్ప స్థాయి మెజారిటీ ఉంది. నవంబర్‌లో మిడ్‌టర్మ్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ప్రజల మద్దతును నిలుపుకోవడం ట్రంప్ ప్రభుత్వానికి సవాలుగా మారే అవకాశం ఉందని విశ్లేషకులు అంటున్నారు. ఇక హోర్ముజ్ దిగ్బంధనం కొనసాగుతున్న వేళ అంతర్జాతీయ మార్కెట్‌లో బ్యారెల్ బ్రెంట్ క్రూడ్ ఆయిల్ ధర ఆరు శాతం మేర పెరిగి 95.86 డాలర్లు చేరుకుంది. మరోవైపు, ఆ జలసంధిలో ఇరాన్ నౌకను అమెరికా తాజాగా స్వాధీనం చేసుకోవడం పరిస్థితిని మరింత ఉద్రిక్తంగా మార్చింది. యూఎస్ చర్యలపై ఇరాన్ అగ్గిమీద గుగ్గిలమవుతోంది.

# జమ్మూకశ్మీర్‌లో ఘోర బస్సు ప్రమాదం

**21 మంది మృతి**

**మరో 51 మందికి గాయాలు**

**కొండ పైనుంచి బస్సు బోల్తా..**

**100 మీటర్ల ఎత్తు నుంచి పడిపోవడంతో నుజ్జునుజ్జు**

**ఉధంపూర్ జిల్లాలో ఘటన**



జమ్మూ, ఏప్రిల్ 20: జమ్మూకశ్మీర్‌లోని ఉధంపూర్ జిల్లాలో సోమవారం ఘోర బస్సు ప్రమాదం చోటుచేసుకుంది. ప్రయాణికులతో కిక్కిరిసిన ఓ ప్రైవేటు బస్సు కొండ పైనుంచి కిందకు పడిపోవడంతో 21 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 51 మంది గాయాలపాలయ్యారు. బస్సు వచ్చి ఒక ఆటో రిక్షాపై పడింది. దీంతో అందులో ప్రయాణిస్తున్న వారు గాయాలపాలైనట్టు అధికారులు తెలిపారు. రామ్‌నగర్ ప్రాంతంలో కొండపై ఉన్న కగోర్ట్ గ్రామానికి సమీపంలో ఉదయం దాదాపు 10 గంటల సమయంలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. మలుపు వద్ద బస్సుపై డ్రైవర్ నియంత్రణ కోల్పోవడం వల్ల ఈ దుర్ఘటన జరిగినట్టు తెలుస్తోంది. ప్రమాదం జరిగిన వెంటనే ఆ కొండ మార్గం గుండా వెళ్తున్న ఆర్మీ కాన్వాయ్ సహాయక చర్యలకు ఉపక్రమించింది. బస్సు దాదాపు 100 మీటర్ల పైనుంచి పడిపోవడం వల్ల నుజ్జునుజ్జయింది. ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి పట్ల రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షా సంతాపం ప్రకటించారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థించారు. మృతుల కుటుంబాలకు రూ.2 లక్షల చొప్పున, గాయపడిన వారికి రూ.50వేల చొప్పున పరిహారాన్ని ప్రధాని ప్రకటించారు. ఈ ప్రమాదం హృదయ విదారకమని, మృతుల కుటుంబాలకు, గాయపడిన వారికి అన్ని విధాలా సహాయాన్ని అందిస్తామని జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా, ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా హామీ ఇచ్చారు. మృతుల కుటుంబాలకు రూ.2 లక్షల చొప్పున, తీవ్రంగా గాయపడిన వారికి రూ.లక్ష చొప్పున, స్వల్పంగా గాయాలైన వారికి రూ.50 వేల చొప్పున పరిహారాన్ని సీఎం ప్రకటించారు.

# గోదావరి ఒడ్డున పేలుడు పదార్థాలు

## మూగ జీవాలకు తీ వ్ర గాయాలు

**ప్రజా దీవెన, మంచిర్యాల:** మంచి ర్యాల జిల్లా జన్నారం మండల కేం ద్రంలోని బాదంపల్లి గ్రామ సమీపం లో గోదావరి నది ప్రవాహ ఒడ్డున ఆందోళనకర ఘటన చోటుచేసు కుంది. వన్యప్రాణులను వేటాడేం దుకు గుర్తుతెలియని వేటగాళ్లు పే లుడు పదార్థాలు అమర్చినట్లు ప్రా థమికంగా సమాచారం అందింది. గ్రామానికి చెందిన పశువుల కాప రులు తమ బర్లను మేత కోసం గో దావరి తీర ప్రాంతానికి తీసుకువెళ్ల గా మేత కోసం తిరుగుతున్న బర్ల ల్లో కొన్ని సదరు పేలుడు పరికరా లను తినడంతో ఒక్కసారిగా పేలు ళ్లు సంభవించాయి. ఈ ఘటనలో పలు బర్లకు తీవ్రగాయాలు కావ డంతో కాపరులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. గాయపడిన పశువు లను సమీపంలోని వెటర్నరీ వైద్యు ల వద్ద చికిత్సకు తరలించారు. ఈ ఘటనతో గ్రామస్థుల్లో భయం



నెల కొంది. వేటగాళ్లు వన్యప్రాణుల కోసం ఇ లాంటి ప్రమాదకర పేలుడు పరికరా లు అమర్చడం వల్ల నిరపరాధ మూగజీవాలైన పశువులు బలవు తున్నాయని స్థానికులు ఆవే దన వ్యక్తం చేస్తున్నారు. సంబంధి త అటవీ శాఖ అధికారులు, పోలీ సు అధికారులు వెంటనే స్పందించి ఇ లాంటి ఘటనలు పునరావృతం కా కుండా కఠిన చర్యలు తీసుకోవా ల ని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నా రు. ఇదిలా ఉండగా ఇదే ప్రాంతంలో మూడు రోజుల క్రితం కూడా ఇ లాంటి ఘటన చోటుచేసుకున్నట్లు సమాచారం తెలుస్తోంది. పేలుడు పరికరాలను తినడం వల్ల నాలుగు మేకలు మృతి చెందినట్లు గ్రామస్థ లు తెలిపారు. దీంతో గ్రామ ప్రజల్లో మరింత భయాందోళనలు వ్యక్తమ వుతున్నాయి. ఈ ఘటనపై కేసు నమోదు చేసి ద ర్యాప్తు చేపట్టినట్లు జన్నారం ఎస్ ఐ ఉ దయ్ కిరణ్ తెలిపారు. బా ధ్యుల్ని గుర్తించి చట్టపరమైన చ ర్యలు తీసుకుంటామని ఆయన మీడియాతో తెలిపారు. ఏది ఏమై నా మూగ జీవాలు సైతం మానవు లు చేస్తోన్న అనాలోచిత నిర్ణయాల వల్ల జరిగే పేలుళ్ల బారినపడి అర ణ్యరోదన అనుభవిస్తున్నాయని జంతు సంరక్షణ సంస్థలు, ప్రేమికు లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# పరీక్షల వేళ కట్టుదిట్టమైన భద్రత

## సైబరాబాద్ సిపి రమేశ్ ఉత్తర్వులు

**హైదరాబాద్,ఏప్రిల్20 :** సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో సైబరాబాద్ సీపీ రమేశ్ కీలక ఉత్తర్వులు జారీ చేశారు. ఇంటర్, తెలంగాణ ఓపెన్ స్కూల్స్ సొసైటీ పరీక్షల సందర్భంగా కట్టుదిట్టమైన భద్రతని పెంచుతున్నట్లు స్పష్టం చేశారు. ఏప్రిల్ 20వ తేదీ నుంచి 27వ తేదీ వరకు ప్రత్యేక నిబంధనలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద 200 మీటర్ల పరిధిలో గుమిగూడటానికి నిషేధం విధిస్తున్నట్లు సైబరాబాద్ సీపీ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. పోలీస్, సైనిక సిబ్బంది, హోం గార్డులకు ఈ ఉత్తర్వుల నుంచి మినహాయింపు ఉంటుందని అన్నారు. విద్యాశాఖ ఫ్లయింగ్ స్క్వాడ్ విధులకు అనుమతి ఉంటుందని, అలాగే అంత్యక్రియల ఊరేగింపులకు మినహాయింపు ఇస్తున్నట్లు తెలిపారు. ఈ ఉత్తర్వులు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని సీపీ రమేశ్ స్పష్టం చేశారు.

ప్రజా దీవెన
సమ సమాజ సంక్షేమం మా సంకల్పం...

# సమాజంలో అంగన్వాడీలది గురుతర బాధ్యత

**ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి కీలక వ్యాఖ్య**

**ముఖ్యమంత్రితో మాట్లాడి సమ స్యల పరిష్కారానికి కృషి చేస్తా**

**ప్రజా సమస్యలను చర్చించే స్వే చ్ఛ ప్రజాప్రభుత్వంలో ఉంది**



**ప్రజా దీవెన, మునుగోడు:** గత పా లకుల పాలనలో ప్రజా సమస్యల ను నేరుగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి చర్చించే స్వేచ్ఛ ఎమ్మెల్యే, ఎంపీలకు ఉండేది కాదని, ప్రజా ప్ర భుత్వం అధికారంలోకి వచ్చాక ఏ చిన్న ప్రజా సమస్యలైనా ముఖ్య మంత్రి దృష్టికి తీసుకెళ్లి చర్చించే స్వేచ్ఛ ఎమ్మెల్యేలకు ఇతర ప్రజాప్ర తినిధులకు ఉందని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళి క కార్యక్రమంలో భాగంగా స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మును గోడు నియోజకవర్గ వ్యాప్తంగా పని చేస్తున్న 357 మంది అంగన్వాడీ టీచర్లకు సూపర్వైజర్లకు మొబైల్ ఫోన్లను ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం తో కలిసి మునుగోడు శాసనసభ్యు లు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కేంద్రాలలో చదువు కుంటున్న చిన్నారులకు యూని ఫార్మ్ ను అందజేశారు. అంగన్వాడీ టీచర్లు సమాజంలో గురుతల బాధ్యతను నిర్వహిస్తు న్నారని పేరుకు వాళ్లు చేసే పోస్ట్ చి న్నదైనా బాధ్యతలు మాత్రం పెద్ద వన్నారు. ఆరు సంవత్సరాల లోపు బాల బాలికలను కన్నతల్లులాగా కంటికి రెప్పలా చూసుకుంటున్నార ని వారికి ప్రభుత్వం ఎంత చేసిన త క్కువేనన్నారు. అంగన్వాడీ టీచర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ము ఖ్యమంత్రిదృష్టికి నేరుగా తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం అంగ న్వాడీ టీచర్లు ఏర్పాటుచేసిన పౌ ష్టికాహార స్టాల్సుని సందర్శించి సొంతంగా తయారుచేసిన పౌష్టికా హార పదార్థాలను రుచిచూశారు. ఈ కార్యక్రమంలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారులు, వివిధ మండలా లకు చెందిన ముఖ్య నాయకులు, కార్యకర్తలు అంగన్వాడీ టీచర్లు పా ల్గొన్నారు.



# బసవేశ్వరుని సందేశం సర్వం ఆచరణీయం

**సూర్యాపేట కలెక్టర్ నంద్ లాల్ పవార్ అప్పీల్**



**ప్రజా దీవెన, సూర్యాపేట:** సమా జంలో కుల, లింగ, వర్ణ విభేదాల ను వ్యతిరేకించిన మహాత్మా బస వేశ్వరుని తత్వాలు దేశవ్యాప్తంగా ప్రభావం చూపాయని, బసవేశ్వరు ని సందేశం సర్వం ఆచరణీయమ ని సూర్యాపేట జిల్లా కలెక్టర్ నంద్ లాల్ పవార్ పేర్కొన్నారు. ఏఐసీ సీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రె డ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశె ట్టి నివేదిత లక్షాది లతో కలిసి సోమవారం సూర్యాపేట జిల్లా కేం ద్రంలోని మినీ ట్యాంక్ బండ్ వద్ద ఘనంగా నిర్వహించిన బసవేశ్వ రుని జయంతిని ప్రకటించుకొని బ సవేశ్వరుని చిత్రపటానికి పూల మాల వేసి జేసీ నివాళులర్పించా రు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ 12వ శతాబ్దపు తత్వవేత్తగా బసవేశ్వరుడు సమానత్వాన్ని బో ధించారని, అనునభవ మంటపం స్థాపించారని అన్నారు. మనుషు లందరూ ఒకటే, కులాలు, ఉపకు లాలు లేవన్న మహాత్మా బసవేశ్వ రుని సందేశం ఆచరణీయమని అ న్నారు.ప్రతి ఒక్కరూ బసవేశ్వరుని ఆశయాలకు అనుగుణంగా పనిచే యాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమి షనర్ సిహెచ్ హన్మంతరెడ్డి, ము న్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా, మా ర్కెట్ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరి కుంట్ల వేణుగోపాల్, పిసిసి ప్రధాన కార్యదర్శి చకిలం రాజేశ్వరరావు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంజద్ అలి, మున్సిపల్ కౌన్సిల ర్లు, వీరశైవ లింగాయత్ లింగ బ లి జ సంఘం అధ్యక్షుడు వల్లెం శేఖర్, వీరశైవ లింగాయత్ లింగ బలిజ కులస్తులు, బిసి వెల్ఫేర్ అధికారు లు, కాంగ్రెస్ నాయకులు తదితరు లు పాల్గొన్నారు.

# నల్లగొండ ఆత్మహత్య కేసులో పురోగతి

**వేగంగా నిధితున్ని అరెస్ట్ చేసిన పోలీసులు**



**ప్రజా దీవెన నల్లగొండ క్రైమ్:** నల్లగొండలో కుటుంబ వేధింపులపై పోలీసులు మరింత కఠినంగా వ్య వహరిస్తున్న భవిష్యత్ దిశ స్పష్ట మవుతోంది. తాజాగా జరిగిన ఒక విషాదకర ఘటనకు సంబంధించి నల్లగొండ టూటౌన్ పోలీసులు వే గంగా స్పందించి నిందితుడిని అ దుపులోకి తీసుకున్నారు.ఐదు నె లల క్రితం పెళ్లైన యువతి ఐశ్వర్య (20) జీవితం కుటుంబంలోనే ఎదు రైన మానసిక హింసతో చీకటిలో క లిసిపోయింది. నాంపల్లి మండలం మహ్మదాపురం నుంచి పానగల్లు కు వచ్చిన ఆమెకు భర్త ఇంట్లో లేని సమయంలో మామ వర్రేలింగయ్య తరచూ వేధింపులకు పాల్పడినట్లు విచారణలో బయటపడింది. చిన్న చిన్న విషయాలకు అవమా నించడం, మాటలతో కృంగదీస్తూ “నువ్వు చస్తే నా కొడుకుకు ఇంకా మంచి భార్య వస్తుంది” అనే తీవ్ర వ్యాఖ్యలు చేయడం వంటి మానసి క హింసను ఆమె భరించలేకపో యిందని పోలీసులు వెల్లడించారు. ఈ నెల 18వ తేదీన ఉదయం ఈ వేధింపులకు తట్టుకోలేక ఐశ్వర్య పానగల్లు ఇంట్లో ఫ్యాన్‌కు ఉరివేసు కుని ఆత్మహత్యకు పాల్పడింది.ఈ ఘటనపై మృతురాలి తండ్రి చింత ల వెంకటయ్య ఫిర్యాదు చేయడం తో నల్లగొండ టూ టౌన్ పోలీస్ స్టేష న్‌లో కేసు నమోదు అయింది.టూ టౌన్ ఎస్ఐ సైదులు దర్యాప్తు వేగ వంతం చేయగా కొలిక్కి వచ్చిన ఈ కేసు వివరాలు టూ టౌన్ సీఐ రా ఘవరావు మీడియా సమావేశంలో వెల్లడించారు. పోలీసులు దీచీూ సెక్షన్లు 95, 108 కింద కేసు నమోదు చేసి, నిందితు డు వర్రే లింగయ్య (45)ను సోమ వారం ఉదయం అతని నివాసంలో అరెస్టు చేశారు. సెల్‌ఫోన్‌ను స్వాధీ నం చేసుకుని, కోర్టులో హాజరు పర చేందుకు రిమాండ్‌కు తరలించా రు.కోడలిపై లేదా కుటుంబ సభ్యు లపై మానసిక, శారీరక వేధింపుల కు పాల్పడిన వారిపై ఇకపై కఠిన చ ర్యలు తప్పవని నల్లగొండ పోలీసు లు స్పష్టం చేశారు. కుటుంబంలో గౌరవం, పరస్పర మద్దతు లేకపోతే ఇలాంటి విషాదాలు పునరావృత మవుతాయని నిపుణులు హెచ్చ రిస్తున్నారు.

# రైతులు బ్యాంకు సేవలను ఉపయోగించుకోవాలి: ఎమ్మెల్యే



**ప్రజా దీవెన, కోదాడ:** చిలుకూరు, మండల కేంద్రం లో నల్గొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంకుకు అనుబంధంగా రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్య శాఖను ఏర్పాటు చేశారు. సోమవారం స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అధికారులు ప్రజా ప్రతినిధులతో కలసి సహకార కేంద్ర బ్యాంకు ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చిలుకూరు మండల కేంద్రంలో శాఖను ఏర్పాటు చేయడం వల్ల ఈ బ్యాంకు ద్వారా ఈ ప్రాంత రైతులకు ప్రయోజనం కలగడంతో పాటు లాభం ఉంటుందని ఆమె పేర్కొన్నారు. ఈ బ్యాంకు ద్వారా లభించే రుణాలు ఇతర ఆర్థిక సేవలు నేరుగా రైతులకు చేరడం వల్ల వారికి సాగు పనుల్లో వెసులుబాటు కలుగుతుందని బ్యాంకు సేవలను సిల్కూరు మండల పరిధిలోని అన్ని గ్రామాల రైతులు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తెలిపారు . ఈ కార్యక్రమంలో చిలుకూరు గ్రామ సర్పంచ్ కొల్లు పుల్లమ్మ నాగయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కీతా వెంకటేశ్వర్లు, పెంద్రాతి హనుమంతరావు, ఎడవల్లి పుల్లారావు, బ్యాంకు ఉన్నతాధికారులు చిలుకూరు గ్రామపంచాయతీ పాలకవర్గం, స్థానిక రైతులు, మండల పరిధిలోని ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఫెర్టిలైజర్ యజమానికి రైతుల మధ్య వాద్వాగం



**ప్రజా దీవెన దేవరకొండ :** దేవరకొండ పట్టణంలోని ఫెర్టిలైజర్ యజమాని రైతులకు ఇరువురు చాలా మధ్య జరిగిన ఘర్షణ దేవరకొండ నియోజకవర్గం చోటు చేసుకుంది ఇలా ఉండగా చందంపేట మండలం ఓల్డ్ తెల్ దేవరపల్లి బాపన్ మూడు తండా కు చెందిన రైతు తీసుకున్న విషయంపై ఫెర్టిలైజర్ యజమానునికి సంప్రదించగా వారి వీరి మధ్య లెక్కలు సరిగా లేకపోవడంతో ఈరోజు మధ్య ఘర్ష చోటు చేసుకుంది ఈ విషయం దేవరకొండ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు లిఖితపూర్వకంగా సరిగా లేకపోవడం.. కాకుండా లెక్కలు సరిగా లేకపోవడం వివరించడం కాకుండా దూషించడం సరైన కాదని రైతులు వాపోతున్నారు ఇప్పటికైనా ఉన్నతాధికారులు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు పండించిన పంట ఎంతో చేతికి వచ్చింది గోరంత గందరగోళం కుటుంబ సభ్యులు ఇప్పటికైనా ఉన్న అధికారులు చర్య తీసుకోవాలని కోరుచున్నాను వ్యవసాయ రంగంపై కావాలంటే ఇస్తారు తీసుకునేటప్పుడు వడ్డీ అసలు కలిపి మోతేడు చేస్తున్న వారిపై కఠి చర్యలు తీసుకోవాలని వ్యవసాయ అధికారులు చర్య తీసుకోవాలని పోలీసు యజమానికి సంప్రదించినట్లు తెలిపారు ఇరువు వర్గాల సమాచారం దేవరకొండ ప్లేసులో ఫిర్యాదు చేసినట్లు తెలిసింది వీరిపై ఇంకా కొన్ని విషయాలు తెలియాల్సి ఉంది

# ఆదారం మేదీ



**ప్రజా దీవెన దేవరకొండ :** అడుగంటు పోతున్న భూగర్భ జలాలకు. అర్థం పడుతుందా ఈచ్చేదుడు బాయి నల్లగొండ జిల్లా చందంపేట మండలం మోత్యతండా గ్రామపంచాయతీ పరిధిలోని నక్కలగండి ఈ ఎండ తీవ్రతకు ఈ భాయి పూర్తిగా పహరి గోడ శిధిలములు ఉన్నది బావిలో అన్నిటిని శుభ్రం చేస్తే ప్లాస్టిక్ బిందెలు చెత్త కాగితాలు పడి ఉన్నాయి ఒకప్పుడు గ్రామానికి ఆధారంగా ఉండేది .ఎండ తీవ్రలతో అడుగంటి పోవడంతో చెత్తాచెదారం చుట్టూ ప్రహరీ ఇలాంటి సరిగా లేకపోవడం ఎండాకాలం సెలవులు కావడంతో విద్యార్థులు గ్రామాల్లో తిరుగుతూ ఉంటారు ఆ బావి చుట్టూ ప్రహరీ గోడ కంచవేస్తే బాగుంటుందని గ్రామస్తుల కోరుతున్నారు పది రోజులపాటు విద్యుత్ సరఫరా నిలిచిపోతే ఆ బావి తాగునీరు ఉ పయోగపడుతుంది.. గతంలో వర్ష భావం తో ఎస్ఎల్బిసి నక్కలగండి గ్రామంలో నీటి గుంతలు ఉండడంతో విద్యార్థులు కూడా ఆడుకుంటూ వెళ్లి మరణించిన సంఘటనలు ఉన్నాయి ఇప్పటికైనా ఉన్నతాధికారులు చర్యలు చేపట్టి ఈ బావిని చుట్టూ ప్రహరీ గోడ వేస్తే బాగుంటుంది గ్రామస్తులు అందరూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# గంజాయి సరఫరా చేసే నలుగురు వ్యక్తుల అరెస్టు

**మూడు లక్షల విలువ ఐదు కేజీల గంజాయి స్వాధీనం.**

**నిందితులు ఉపయోగించిన కారు బైక్ నాలుగు సెల్ ఫోన్స్ సీజ్.**




**సూర్యాపేట, ప్రజాదీవెన :** జిల్లా పోలీస్ కార్యాలయం నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కేసు వివరాలు జిల్లా ఎస్పీ నరసింహ వెల్లడించారు సోమవారం రోజున నమ్మదగిన సమాచారంపై ఆత్మకూరు గ్రామ శివారులో క్రషర్ మిల్లు వద్ద నలుగు వ్యక్తులు అనుమానాస్పదంగా ఉన్నారని సమాచారం రాగా వెంటనే ఆత్మకూరు పోలీసులు అక్కడికి చేరుకుని నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకోవడం జరిగింది. వీరిని విచారించగా నిమ్మికలకు చెందిన ఏ1 విరబోయిన భరత్ జాజిరెడ్డిగూడెం కొమ్మాల గ్రామానికి చెందిన ఏ2 అరే విజయ్, సూర్యాపేట రూరల్ ఆరెగూడెం గ్రామానికి చెందిన ఏ3 చెవుల మనోజ్, నిమికల్ గ్రామానికి చెందిన ఏ4 కొడిదల శివ గా గుర్తించడం జరిగింది. వీరిని తనిఖీ చేయగా వీరి వద్ద 5 కేజీల గంజాయి, ఒక కారు, ఒక బైక్, నాలుగు సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకోవడం జరిగింది. నిందితులు జలసాలకు విలాసాలకు అలవాటు పడి సులభంగా డబ్బు సంపాదించాలని ఆలోచనతో గంజాయి వినియోగించే అలవాటు ఉండడం తో గంజాయిని తెచ్చి విక్రయించాలని నిర్ణయించుకున్నారు. పథకం ప్రకారం భరత్, విజయ్, మనోజ్ ముగ్గురు కలిసి కొడిదల శివ కు చెందిన మోటార్ సైకిల్ పై ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం సీలేరు వెళ్లి సీలేరు ఏరియాలో గంజాయిని కొనుగోలు చేసి తెచ్చారు. ఈ కొనుగోలు చేస్తే తెచ్చిన గంజాయిని పంచుకోవడం కోసం నలుగురు ఆత్మకూరు ఎస్ గ్రామ శివారు క్రషర్ మిల్ వద్దకు రావడం జరిగింది. నమ్మదగిన సమాచారం అందుకున్న ఆత్మకూరు ఎస్ మండల పోలీసులు అక్కడికి చేరుకుని నిందితులను అదులుకోకు తీసుకొని వారి నుండి గంజాయి స్వాధీనం చేసుకోవడం జరిగింది అని ఎస్పీ నరసింహ తెలిపారు. ఇద్దరూ పంచుల సమక్షంలో పంచనమా నిర్వహించి ఐదు కిలోల గాంజాయని మనోజ్ యొక్క కారును, శివ యొక్క బైకును, సెల్ఫోన్లను సీజ్ చేయడం జరిగింది అన్నారు. పోలీసు ప్రజా భరోసా కార్యక్రమాలు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాల ద్వారా గంజాయి నిర్మూలన గంజాయి వినియోగంపై ప్రజలను యువతను చైతన్యవంతం చేస్తున్నామని అయినప్పటికీ ఇలాంటి నిందితుల వల్ల గంజాయి సరఫరా అవుతుందని వీరిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని డ్రగ్స్ గాంజా ఇలాంటి వాటికి అలవాటు పడకూడదని కోరారు. డ్రగ్స్ గంజాయి లాంటి వాటికి సంబంధించిన సమాచారాన్ని పోలీసువారికి తెలియజేయాలని అన్నారు. నిందితులను అరెస్టు చేయడంలో బాగా పనిచేసిన సూర్యాపేట రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ ను ఆత్మకూరు ఎస్సై శ్రీకాంత్ ను పోలీస్ సిబ్బందిని ఎస్పీ గారు అభినందించారు

మీడియా సమావేశం నందు సూర్యాపేట రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ ఆత్మకూరు ఎస్సై శ్రీకాంత్ సిబ్బంది ఉన్నారు.’

Printed, Published and Owned by : GUNDAGONI LINGAIAH and Printed at MANASA PRINTERS, H.No. 7-848/3,Srinagar Colony,Panagal Road,Nalgonda-508001 . and Published at Manasa Publication H.No. 7-848/3,Srinagar Colony,Panagal Road,Nalgonda-508001. Editor: GUNDAGONI LINGAIAH RNI.No. TELTEL/2013/58044. Cell : 9848457689. gundagoni@gmail.com CEO: KANDHULA VENKATARAMANA

# సమాజహితం కోసం జర్నలిస్టుల సేవలు వెలకట్టలేనివి

### ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



**ప్రజా దీవెన, నకిరేకల్ :** ప్రజాస్వా మ్య వ్యవస్థలో మీడియా కీలక పాత్ర పోషిస్తుందని,సమాజంలో జరుగుతున్న వాస్తవాలను ప్రజ లకు చేరవేస్తూ వ్యవస్థలోని లో పాలను ఎత్తిచూపే జర్నలిస్టుల సేవలు వెలకట్టలేనివని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే వేముల వీరేశం అ న్నారు. సోమవారం హైదరాబాద్ లోని పమీడియా అకాడమీ కార్యా లయాన్ని ఆయన సందర్శించారు. ఈసందర్భంగా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి ఈ సందర్భంగా విప్ రాకను ఆ హ్వానించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ప్ర జాస్వామ్యానికి మీడియా నాలుగో స్తంభమని పేర్కొన్నారు. రాష్ట్రం లోని జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని స్పష్టం చేశారు.ప్రెస్ అకాడమీ ద్వారా జర్నలిస్టులకు మరిన్ని శిక్షణా కార్యక్రమాలు నిర్వ హించి, వారి వృత్తిపరమైన నైపు ణ్యాలను పెంపొందించాల్సిన అవ సరం ఉ ందన్నారు. ముఖ్యంగా గ్రా మీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న జర్న లిస్టులకు మరింత చేయూత అం దించాలని, వారి సమస్యల పరి ష్కారానికి కృషి చేయాలని అభిప్రా యపడ్డారు. జర్నలిస్టుల సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమ లు చేస్తూ వారికి ప్రభుత్వం ఎల్ల ప్పుడూ అండగా ఉంటుందని భ రోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ అకాడమీ ప్రతినిధులు, పలు వురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల చట్టపర పరిష్కారానికి తక్షణ కృషి.

### కె నరసింహ ఎస్పి సూర్యాపేట, ప్రజాదీవెన



పోలీసు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్ గారు జిల్లా పోలీస్ కార్యాలయం నందు పిర్యాదుదారులతోసోమవారం మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి వచ్చిన పిర్యాదుదారుల నుండి పిర్యాదులు స్వీకరించారు. ప్రజల సమస్యల పరిష్కారానికై సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా తక్షణ ఆదేశాలు, సూచనలు చేసి సమస్యల పరిష్కారానికి అవసరమైన దిశానిర్దేశం చేశారు. ప్రజల సమస్యలపై త్వరితగతిన చట్టపరమైన చర్యలు తీసుకుని బాధితులకు బరోసా కల్పించాలి అన్నారు. ఎలాంటి సమస్యలు ఉన్న ప్రజలు పైరవీలు లేకుండా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా, నిర్భయంగా పోలీస్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. చట్టబద్ధమైన విధానంలోనే ప్రజలకు న్యాయం జరుగుతుందని, శాంతి భద్రతలను కాపాడుతూ ప్రజలకు మరింత చేరువగా ఉండడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని తెలిపారు.

# ప్రైవేటు బడి వద్దు. ప్రభుత్వ బడి ముద్దు




**ప్రజా దీవెన దేవరకొండ:** మన ఊరు మన బడి సోమవారం చిత్రియాల గ్రామంలో సర్పంచ్ చిరంజీవి చాట్ల గారి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రైవేటు పాఠశాల వద్దు ప్రభుత్వ పాఠశాల ముద్దు అని బడిబాట కార్యక్రమంలో విద్యార్థి తల్లిదండ్రులు ఈ విషయాన్ని గమనించాలని తెలిపారు రెండు ప్రభుత్వ పాఠశాలల హెడ్ మాస్టర్లు,టీచర్లు, గ్రామ ఉప సర్పంచ్ మరియు యువకులు , విద్యావంతులు పాల్గొండడం జరిగింది సర్పంచ్ మరియు ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలను కాపాడుకోవాలని, ప్రభుత్వం నుండి అన్ని సౌకర్యాలు అందుతాయని,అర్హత సాధించిన ఉపాధ్యాయులు సరిపడా ఉన్నారని గ్రామస్తులు స్వద్వినియోగం చేసుకోవాలని కోరారు

# హెచ్ పి వి వ్యాక్సిన్‌ను సద్వినియోగం చేసుకోవాలి సర్పంచ్ నాగయ్య.



**ప్రజా దీవెన,కోదాడ:** 15 సంవత్సరాల బాలికలు హెచ్ పి వి వ్యాక్సిన్ ను సద్వినియోగం చేసుకోవాలని గుడిబండ సర్పంచ్ మందుల నాగయ్య అన్నారు. సోమవారం మండలం పరిధిలోని గుడిబండ గ్రామపంచాయతీ కార్యాలయం నందు గ్రామ సర్పంచ్ మందుల నాగయ్య ఆధ్వర్యంలో 15 ఏళ్ల వయస్సు గల బాలికలకు (హెచ్ పి వి) వ్యాక్సిన్ ను కార్యక్రమాన్ని వైద్య సిబ్బందితో కలిసి ప్రారంభించారు . ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ. గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ ను నివారించడానికి 14 ఏళ్ల వయసుగల బాలికలకు హెచ్పివి వ్యాక్సిన్ ను ఉచితంగా అందించి క్యాన్సర్కు కారణం అయ్యే హెచ్ పివి వైరస్ నుండి ఈ వ్యాక్సిన్ రక్షణ కల్పిస్తుంది. ఈ వ్యాధిని నివారించడానికి హెచ్ పి వి వ్యాక్సిన్ తీసుకోవడం చాలా ముఖ్యం. ఈ వ్యాక్సిన్ ను 15 ఏళ్ల బాలికలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి అవినాష్ రెడ్డి,, జిపిఓ ఈశ్వర్, ఏఎన్ఎం. చంద్రకళ, సూపర్వైజర్ విజయ్, ఆశా కార్యకర్తలు గ్రామ ప్రజలు బాలికలు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ గ్రీవెన్స్ డే బాధితుల పిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పి



**ప్రజా దీవెన నల్లగొండ టౌన్:** నల్లగొండ జిల్లా పోలీస్ కార్యాల యంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన మొత్తం 28 మంది బాధితులు తమ సమ స్యలను ఎస్పికి వివరించారు.ప్రతి పిటిషన్‌ను జాగ్రత్తగా విన్న జిల్లా ఎ స్పి సంబంధిత అధికారులకు తక్ష ణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కా రంలో ఆలస్యం చేయకుండా, చట్ట పరమైన విధానాల ప్రకారం త్వరి తగతిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పి మాట్లాడుతూ, ప్రజలకు న్యా యం అందించడం పోలీసు శాఖ ప్ర ధాన బాధ్యత అని పేర్కొన్నారు. ప్ర జలు ఎదుర్కొంటున్న సమస్యల ను నేరుగా పోలీసు అధికారులకు తెలియజేయడానికి గ్రీవెన్స్ డే ఒక మంచి వేదికగా పనిచేస్తుందని తె లిపారు. ప్రతి బాధితులకు న్యా యం జరిగేలా చర్యలు తీసుకుం టామని స్పష్టం చేశారు. అదేవిధంగా ప్రజలు తమ సమస్యల పరి ష్కారం కోసం నమ్మకంతో పోలీసు శాఖను సంప్రదించాలని, పోలీసు అధికారులు ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటారని జిల్లా ఎస్పి తెలిపారు.

# నిరుపేద ఆర్యవైశ్యులకు నిత్యవసర సరుకులు,కూరగాయల పంపిణీ




**ప్రజా దీవెన సూర్యాపేట టౌన్:** అక్షయ తృతీయ పురస్కరించుకొ ని సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాల యంలో సోమవారం శ్రీ వాసవి సేవా సమితి సూర్యాపేట జిల్లా కమి టీ ఆధ్వర్యంలో అట్టడుగు వర్గాన ఉన్న ఆర్యవైశ్య నిరుపేదలకు సుమారు 5 వేల రూపాయలు విలువ గల నిత్యవసర సరుకులు, కూరగాయలు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీ వాసవి సేవా సమితి సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బచ్చు పురుషోత్తం ప్రధాన కార్యదర్శి దేవరశెట్టి నాగరాజు కోశాధికారి సోమ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా కేంద్రంలో మొట్టమొదటిసారిగా శ్రీ వాసవి సేవా సమితి స్థాపించి నిరుపేద ఆర్యవైశ్యులకు ఆర్థిక సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 27 నుండి వేసవి సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు బ్రాహ్మణ కళ్యాణ మండపంలో ఉదయం ఏడు గంటల నుండి ఎనిమిది గంటల వరకు సూర్యాపేట ఉన్నత యోగ శిక్షణ కేంద్రం గురూజీ చాడపాపిరెడ్డి ఆధ్వర్యంలో 15 రోజులపాటు యోగా శిక్షణ తరగతులు కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమాజ సేవే లక్ష్యంగా శ్రీ వాసవి సేవాసమితి పనిచేస్తుందని, భాగస్వామ్యం కావాలని అనుకునే ఆర్యవైశ్యులు శ్రీ వాసవి సేవా సమితి లో సభ్యులుగా చేరి సేవలు అందించవచ్చు అని తెలిపారు. వనపర్తికి చెందిన పూరి సురేష్ శెట్టి ఏర్పాటు చేసిన శ్రీ వాసవి సేవా సమితి గత తొమ్మిది సంవత్సరాలుగా ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో ఎన్నో సేవలు అందిస్తుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి సేవా సమితి ఉపాధ్యక్షులు మిరియాల సుధాకర్, కుంచ మర్రి రాజశేఖర్ సహాయ కార్యదర్శి బచ్చు శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు వందనపు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబుకు వైఎస్ జగన్ శుభాకాంక్షలు

### నేడు పులివెందుకు జగన్ రాక

**అమరావతి,ఏప్రిల్20 :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి పుట్టినరోజు సందర్భంగా వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. చంద్రబాబుగారూ.. మీకు పుట్టినరోజు శుభాకాంక్షలు. ఆరోగ్యకరమైన, ప్రశాంతమైన దీర్ఘాయుష్షు మీకు కలగాలని కోరుకుంటున్నా అంటూ ఎక్స్ ఖాతాలో వైఎస్ జగన్ ఓ ట్వీట్ చేశారు. చంద్రబాబు నాయుడికిది 76వ పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఇదిలావుంటే వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి తన సొంత నియోజకవర్గం పులివెందులలో పర్యటించనున్నారు. మూడు రోజుల పాటు ఈ పర్యటన కొనసాగనుంది. తన పర్యటనలో బాగంగా వైఎస్ జగన్ మంగళవారం సాయంత్రం పులివెందులకు చేరుకుంటారు. అక్కడ భాకరాపురం క్యాంప్ ఆఫీస్‌లో ప్రజాదర్బార్ నిర్వహిస్తారు. రాత్రికి అక్కడి నివాసంలో బస చేస్తారు. మరుసటిరోజు22న ఉదయం పులివివెందుల నుంచి బయలుదేరి లింగాల మండలం ఇప్పట్ల వెళతారు. స్థానిక వైఎస్సార్‌సీపీ నేత సుధాకర్ రెడ్డి ఇటీవలె మరణించారు. ఈ నేపథ్యంలో ఆయన కుటుంబాన్ని వైఎస్ జగన్ ఓదార్చునున్నారు.

# శాలిగౌరారం ఎంపీడీఓగా బాధ్యతలు స్వీకరించిన జాల రజిత



**శాలిగౌరారం, ఏప్రిల్ 20 :** శాలిగౌరారం మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ)గా జాల రజిత సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ ఎంపీడీఓగా గార్లపాటి జ్యోతి లక్ష్మి విధులు నిర్వర్తించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓగా భాధ్యతలు స్వీకరించిన రజితకు కార్యాలయంలో అధికారులు, సిబ్బంది నూతన ఎంపీడీఓకు స్వాగతం పలికారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం కార్యాలయంలోని ఫైళ్లను పరిశీలించారు. మండల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చర్యలు తీసుకుంటానని జాల రజిత తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తానని పేర్కొన్నారు.

# శాలిగౌరారంలో బసవేశ్వరునికి ఘన నివాళులు



**శాలిగౌరారం, ఏప్రిల్ 20** నల్లగొండ జిల్లా శాలిగౌరారం మండల కేంద్రంలో బసవేశ్వర ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని బసవేశ్వరుని విగ్రహానికి కుల పెద్దలు పూలమాలలు వేసి, కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కుల పెద్దలు గుండా కోటీశ్వరయ్య, గుండా నాగయ్య–కరుణ దంపతులు, సంతోష్ కుమార్, గుండా శంకరయ్య–భద్రమ్మ కుటుంబ సభ్యులు పాల్గొని "ఓం బసవాయ నమః" అంటూ భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు.

# సమరయోధులు చామల యాదగిరి రెడ్డి సేవలు చిరస్మరణీయం



**శాలిగౌరారం, ఏప్రిల్ 20** స్వాతంత్ర్య సమరయోధుడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, శాలిగౌరారం మాజీ సర్పంచ్ చామల యాదగిరి రెడ్డి 8వ వర్ధంతి కార్యక్రమాన్ని సోమవారం శాలిగౌరారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు కందాల సమరం రెడ్డి, జిల్లా కార్యదర్శి గూని వెంకటయ్య, జిల్లా నాయకులు చింత ధనుంజయ మాట్లాడుతూ చామల యాదగిరి రెడ్డి సేవలను స్మరించారు. కాంగ్రెస్ పార్టీ నాయకుడిగా, నల్గొండ టాకా చైర్మన్‌గా, నకిరేకల్ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా, సింగిల్ విండో చైర్మన్‌గా, అలాగే మూడు పర్యాయాలు ఉమ్మడి శాలిగౌరారం సర్పంచ్‌గా పనిచేసి ప్రజలకు విశేష సేవలందించారని కొనియాడారు. ప్రత్యేకంగా శాలిగౌరారం ప్రాజెక్ట్ అభివృద్ధి కోసం ఆయన చేసిన కృషి రైతాంగానికి ఎంతో మేలు చేకూర్చిందని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని ఈ సందర్భంగా నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చామల వెంకటరమణా రెడ్డి, నోముల జనార్దన్, బుడిగే శ్రీనివాస్, వేముల గోపినాథ్, బొల్లికొండ గణేష్, లోడంగి మహేష్, సర్పంచ్‌లు ఇంద్రకంటి సుమలత–శ్రీనివాస్, వంగూరి కవిత–వెంకన్న, సంకటి లింగయ్య, కట్టగూరి సురేందర్ రెడ్డి, తాటి పాముల పాపారాములు, పడాల రమేష్, కర్నాటి కృష్ణ, వంగూరి వెంకన్న,గండమళ్ళ నగేష్, ఆకుల శ్రీను, బట్ట లక్ష్మణ్, కడారి అంజయ్య, గుత్త రవీందర్ రెడ్డి, గోదల చిన వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు స్టడీ మెటీరియల్



**ప్రజా దీవెన దేవరకొండ :** నందు ఆర్మీ ఫిజికల్ ట్రైనింగ్ అకాడమీ లో తెలుగు రాష్ట్రాల్లో వివిధ ప్రాంతాలకు చెందిన 100 మంది కానిస్టేబుల్ మరియు ఎస్సై లకు శిక్షణ తీసుకుంటున్న విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ఇప్పించిన శమన ప్రియతమ నాయకులు జాలే బ్రదర్స్ నరసింహారెడ్డి తిలక్ రెడ్డి అనంతరం నందు ఆర్మీ డైరెక్టర్ నందు మాట్లాడుతూ.. ఈ రోజుల్లో ఏ నాయకుడైనా నల్లగొండ జిల్లా చందంపేట మండలం చిత్రియాల పిఎసిఎస్ చైర్మన్ ప్రియతమ నేత జాలే నరసింహారెడ్డి తిలక్ రెడ్డి తమ ప్రాంతానికి చెందిన వారికైతేనే సహాయం చేస్తారు నందు ఆర్మీ డైరెక్టర్ సోమవారం అడగగానే ఆలోచించకుండా తమ ప్రాంతం కాకున్నా కష్టం అని వారి గడప తొక్కిన ప్రతీ ఒక్కరికీ సహాయం అందిస్తూ.. దేవరకొండ నియోజకవర్గంలో వివిధ సేవా కార్యక్రమాలు చేపట్టిన జాలే బ్రదర్స్ నరసింహారెడ్డి తిలక్ రెడ్డి గార్లకు విద్యార్థులతో కలిసి నందు ఆర్మీ ఫిజికల్ అకాడమీ డైరెక్టర్ నందు నాయక్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలపడం జరిగింది.

# తెలంగాణ ఇంటర్ సప్లింయెంటరీ పరీక్షలు

## ఫీజు గడువును 23 వరకు పొడిగించిన బోర్డు

**హైదరాబాద్,ఏప్రిల్20 :** తెలంగాణలో ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షల ఫీజు గడువును ఇంటర్మీడియట్ బోర్డు పొడిగించింది. ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరానికి చెందిన రెగ్యులర్ విద్యార్థులతో పాటు, ఫెయిలైన విద్యార్థులు సప్లిమెంటరీ పరీక్షలు రాయడానికి ఈనెల 23 వ తేదీ వరకు పొడిగించినట్లు తెలంగాణ బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ కార్యదర్శి ఒక ప్రకటనలో తెలిపారు. 2025-26 విద్యా సంవత్సరానికి గాను నిర్వహించిన ఇంటర్ ప్రథమ, ద్వితీయ పరీక్షల ఫలితాలు ఈనెల 12న విడుదలయ్యాయి. కాగా ఈ పరీక్షలో ఉత్తీర్ణులై మార్కులు ఎక్కువ సాధించాలని భావించే విద్యార్థులు, ఫెయిలైన విద్యారులకు మే 13 నుంచి సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించనున్నారు. మే 22 నుంచి 25 వరకు ప్రాక్టికల్స్, మే 26న ఫస్టియర్, సెకండియర్ ఇంగ్లిష్ ప్రాక్టికల్స్, 28న ఎథిక్స్ అండ్ హ్యూమన్ వాల్యూస్ పరీక్ష, ఎన్విరాన్‌మెంటల్ ఎడ్యుకేషన్ పరీక్ష నిర్వహించనున్నారు.

# ఢిల్లీకి బిఆర్ఎస్ బృందం

## కాళేశ్వరంపై న్యాయవాదులతో సంప్రతింపులు

**హైదరాబాద్,ఏప్రిల్20 :** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు పార్టీ త్రిసభ్య కమిటీ ఢిల్లీ పర్యటనకు వెళ్లింది. ఈ ప్రతినిధుల బృందంలో మాజీ మంత్రి హరీశ్ రావు, మాజీ ఎంపీ వినోద్ కుమార్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఉన్నారు. ఏప్రిల్ 22న తెలంగాణ హైకోర్టులో కాళేశ్వరం కమిషన్‌పై తుది తీర్పు వెలువడనుంది. అలాగే ఎమ్మెల్యేల ఫిరాయింపుల కేసు నేపథ్యంలో తదుపరి న్యాయపరమైన కార్యాచరణను సిద్ధం చేసేందుకు వీరి ఢిల్లీ పర్యటనకు వెళ్లారు. సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాదులతో ఈ కమిటీ ప్రత్యేకంగా సమావేశమైంది. కాళేశ్వరం కమిషన్‌పై హైకోర్టు తీర్పు వచ్చిన తర్వాత సుప్రీంకోర్టును ఆశ్రయించే అవకాశాలపై.. అలాగే ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసులో న్యాయపరంగా తీసుకోవాల్సిన తదుపరి చర్యలపై లాయర్లతో చర్చిస్తున్నారు.

# ఎన్డీఏతోనే అభివృద్ధి సాధ్యం

## ఎంజిఆర్, ఎన్టీఆర్ మంచి మిత్రులు

## తమిళనాడు ప్రచారంలో చంద్రబాబు

**కోయంబత్తూరు,ఏప్రిల్20 :** ఏపీకి, తమిళనాడుకు ఎనలేని అనుబంధం ఉందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. తనకున్న రాజకీయ అనుభవంలో ఎంతోమంది నాయకులను చూశానని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ మాత్రం అరుదైన వ్యక్తి అని ప్రశంసించారు. దేశ గౌరవాన్నిమోదీ నిలబెట్టారని కొనియాడారు. మహిళలకు మోదీ అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని చెప్పుకొచ్చారు. సోమవారం తమిళనాడులోని ఎన్నికల ప్రచారంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. థల్లి నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి నగేష్ తరఫున ప్రచారం చేశారు. ఈ సందర్భంగా సీఎం తమిళంలో ప్రసంగాన్ని ప్రారంభించారు. తనకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన వారికి ధన్యవాదాలు చెప్పారు. తన పుట్టినరోజున ఇక్కడకు వచ్చానని సీఎం చంద్రబాబు ప్రస్తావించారు. పుట్టిన రోజున ఇక్కడికి వచ్చానంటే ప్రాధాన్యం అర్థం చేసుకోవాలని అన్నారు. తమిళనాడులో ఈసారి జరిగే ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి నాయకులను ప్రజలు గెలిపించాలని కోరారు. తమిళభాషకు ఎంతో ప్రాధాన్యం ఉందని ఉద్ఘాటించారు. మనందరికీ మదరాసు రాజధానిగా పరిపాలన కొనసాగిందని తెలిపారు. తమిళ ప్రజలంటే క్రమశిక్షణ, శ్రమ కలిగిన వారు.. వారి విజయానికి అదే సూత్రమని చెప్పారు. ఎంతోమంది ప్రముఖులు, చరిత్రకారులు తమిళనాడు వారు ఉన్నారని ప్రస్తావించారు. దివంగత మాజీ సీఎం ఎన్టీఆర్ ద్రవిడ భాషలను ప్రోత్సహించారని చెప్పుకొచ్చారు. ద్రవిడ యూనివర్సిటీని ప్రారంభించారని ప్రస్తావించారు. ఎన్డీఏ కూటమికి ప్రజలు బ్రహ్మరథం పట్టారని తెలిపారు. డబుల్ ఇంజిన్ సర్కార్‌తోనే అభివృద్ధి సాధ్యమని ప్రజలు భావిస్తున్నారని అన్నారు. ఎన్టీఆర్ కూడా తమిళనాడులోనే జీవించారని.. తనకు పెళ్లి జరిగింది కూడా తమిళనాడులోనేనని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.ఎన్టీఆర్, ఎంజీఆర్‌లు చాలా దగ్గరి స్నేహితులని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. వారిద్దరూ కలిసి తమిళనాడుకు నీళ్లు తీసుకురావడానికి తెలుగు గంగ ప్రారంభించారని గుర్తుచేశారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో తమిళనాడులోని కోయంబత్తూరులో ఎన్డీయే భాగస్వామ్య పక్షాల తరఫున ప్రచారం నిర్వహించారు. నదుల అనుసంధానంతో దేశానికి నీటి భద్రత వస్తుంది. భవిష్యత్తులో అన్నీ కుదిరితే గోదావరి-కృష్ణ- కావేరి నదులు అనుసంధానం కావాలి. ప్రధాని నరేంద్ర మోదీ ద్వారానే ఇది సాధ్యమవుతుంది. తమిళుల ప్రయోజనాలు పట్టని పార్టీలు మనకొద్దు. తమిళనాడు అభివృద్ధి, దేశ ప్రగతి కోరుకునేది.. ఎన్డీయే మాత్రమే అని చంద్రబాబు అన్నారు.

# చంద్రబాబు ప్రచారంతో ఒరిగేదేమీ లేదు: నారాయణ

**హైదరాబాద్,ఏప్రిల్20 :** ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుపై సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ ఫైర్ అయ్యారు. తమిళనాడు రాష్ట్ర ఎన్నికల్లో ఎన్డీఏ కూటమికి ప్రచారం చేస్తున్న చంద్రబాబు నాయుడుకి శృంగభంగం తప్పదని పేర్కొన్నారు. నాడు జయలలిత అధికారంలో ఉన్నప్పుడు తమిళనాడు రాష్ట్రంలోని తెలుగు భాష బోధించే పాఠశాలను మూసేస్తామని అసెంబ్లీలో తీర్మానం తీసుకొచ్చినప్పుడు తమిళనాడు రాష్ట్రంలో నివసిస్తున్నటువంటి తెలుగు ప్రజలు దీనిపై స్పందించాలని చంద్రబాబు నాయుడుని నేరుగా కలిసి విన్నవించుకున్నా పట్టించుకోలేదన్నారు. అలాంటి చంద్రబాబు ప్రస్తుతం మోడీనికాపాడేందుకు ఎన్డీఏ తరపున తెలుగు ప్రజల మధ్య ప్రచారానికెళ్లడం విడ్డూరమన్నారు. తమిళనాడు ఎన్నికల్లో స్టాలిన్ నేతృత్వంలోని డీఎంకే, కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీల కూటమి గెలుపు ఖాయమన్నారు.

# పేదల పెన్నిధి చంద్రబాబు

## అన్నక్యాంటీన్‌లో పేదలకు భోజనాలు వడ్డించిన కిమిడి

**విజయనగరం,ఏప్రిల్20 :** సీఎం నారా చంద్రబాబు పేదలపాలిట పెన్నిధి అని చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి వెంకటరావు అన్నారు. చంద్రబాబు జన్మదినోత్సవం సందర్భంగా చీపురుపల్లి పట్టణంలోని అన్న క్యాంటీన్లో పేదలకు ఆయన భోజనాలు వడ్డించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ చంద్రబాబు నిరంతరం పేదల సంక్షేమం కోసం పాటుపడే వ్యక్తి అని అన్నారు. గత తెదేపా ప్రభుత్వంలో అన్న క్యాంటీన్ ఏర్పాటు చేస్తే వైకాపా ప్రభుత్వం వాటిని రద్దు చేసిందన్నారు. కూటమి ప్రభుత్వ ఏర్పాటయ్యాక మళ్లీ వాటిని పునరుద్ధరించి పేదల ఆకలి తీరుస్తుందన్నారు. అన్న క్యాంటీన్ల నిర్వహణకు ఏడాదికి రూ.273 కోట్లు ఖర్చు అవుతుందన్నారు. ముఖ్యమంత్రి పిలుపుమేరకు దాతలు ముందుకు వచ్చి అన్న క్యాంటీన్ల నిర్వహణకు విరాళాలు ఇవ్వాలని పిలుపునిచ్చారు. అనంతరం కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో చంద్రబాబు పేరుపై ప్రత్యేక పూజలు నిర్వహించారు. పార్టీ కార్యాలయంలో నాలుగు మండలాల నాయకుల సమక్షంలో కేక్ కట్ చేశారు. చీపురుపల్లి ప్రాంతీయ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, రొ÷-టటెలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కిమిడి రామ్ మల్లిక్, నాలుగు మండలాలకు చెందిన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# రబీ ధాన్యం కొనుగోలు మరింత వేగవంతం

## నల్లగొండ జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్





**ప్రజా దీవెన,నల్లగొండ:** రబీ ధాన్యం కొనుగోలును మరింత వేగవంతం చేసినట్లు జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తెలిపారు. కొనుగో లు కేంద్రాలలో కొనుగోళ్ల వేగవం తం తో పాటు, రైస్ మిల్లుల వద్ద అన్లోడింగ్ కూడా వేగవంతం చేసేం దుకు చర్యలు తీసుకున్నట్లు ఆయ న ఒక ప్రకటనలో తెలిపారు. తన తో పాటు,అదనపు కలెక్టర్ తహ సిల్దార్లు, సీనియర్ అధికారులు కొనుగోలు కేంద్రాలను, రైస్ మిల్లులను సందర్శించి ఎప్పటికప్పుడు కొనుగోలు చేసిన ధాన్యాన్ని లారీల ద్వారా రైస్ మిల్లులకు పంపించడం, రైస్ మిల్లులకు వచ్చిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు ఆన్ లోడ్ చేసుకునే విధంగా ప్రత్యక్షంగా మిల్లులకు వెళ్లి పరిశీలిస్తున్నట్లు తెలిపారు. ఆయా మిల్లుల వద్ద కేటాయించిన లారీలు, ధాన్యం అన్లోడ్ చేసుకున్న లారీలు, ధాన్యాన్ని అన్లోడ్ చేసేందుకు ఆగి ఉన్న లారీల వివరాలు అన్నింటిని తాసిల్దార్లు ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలించి నమోదు చేస్తున్నారని, ఎక్కడ లారీలు ఆగకుండా వెంటనే అన్లోడ్ చేసే విధంగా, అలాగే కొనుగోలు కేంద్రాల నుండి కూడా ఎలాంటి జాప్యం లేకుండా దాన్యం మిల్లులకు పంపించే ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. వీటితోపాటు, ఆయా మిల్లుల వద్ద కొనుగోలు కేంద్రాల వద్ద హమాలీ సమస్య లేకుండా హమాలీలతో కూడా మాట్లాడడం జరుగుతున్నదని, అన్ని కొనుగోలు కేంద్రాలు, రైస్ మిల్లుల వద్ద ఎవ్వరు వడదెబ్బకు గురికాకుండా అవసరమైన అన్ని సౌకర్యాలను తహసిల్దార్లు పర్యవేక్షిస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు . జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం కొండమల్లేపల్లి తహసిల్దార్ మండలంలోని గుమ్మడవెల్లి లో ఉన్న శ్రీ లక్ష్మీ రైస్ మిల్లును, తిప్పర్తి తహసిల్దారు అని శెట్టి దుప్పలపల్లి లో ఉన్న వెంకటేశ్వర రైస్ మిల్లును, ఆమనగల్ ఐకెపి కొనుగోలు కేంద్రాన్ని తహసిల్దారు సందర్శించి ధాన్యం కొనుగోలను పరిశీలించినట్లు ఆయన తెలిపారు. అంతేకాకుండా నార్కెట్పల్లి తహసిల్దార్ బ్రాహ్మణ వెల్లేముల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారని కలెక్టర్ పేర్కొన్నారు. ఆయా మిల్లుల వద్ద ధాన్యాన్ని తీసుకువచ్చిన లారీలు, అన్లోడింగ్ చేసిన లారీలు, ఆగి ఉన్న లారీల వివరాలు, వీటిని ఎప్పటికప్పుడు తనకు నివేదిక రూపంలో అందజేస్తున్నట్లు కలెక్టర్ చెప్పారు. మండలాల ప్రత్యేక అధికారులు, తహసిల్దార్లు ఎప్పటికప్పుడు ధాన్యం కొనుగోలను పర్యవేక్షించాలని, ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన ఆదేశాలు జారీ చేశారు. ఎక్కడ అనవసరంగా కొనుగోలు నిలిచిపోవడం, లేదా లారీలు లేకుండా లోడింగ్ కాకపోవడం, మిల్లల వద్ద లారీలు అన్లోడింగ్ కోసం ఆగి ఉండటం వంటివి జరగకూడదని ఆయన స్పష్టం చేశారు.

# మిషన్ భగీరథ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి




**ప్రజా దీవెన, నల్లగొండ టౌన్:** మిష న్ భగీరథ కాంట్రాక్ట్ కార్మికులకు రా వలసిన పెండింగ్ వేతనాలు వెం టనే చెల్లించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దండెంపల్లి సత్త య్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశా రు. సోమవారం దొడ్డి కొమరయ్య భవన్లో తెలంగాణ మిషన్ భగీరథ కాంట్రాక్ట్ వర్కర్స్ అండ్ ఎంప్లాయి స్ యూనియన్ నల్లగొండ జిల్లా క మిటీ సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన సత్తయ్య మా ట్లాడుతూ మిషన్ భగీరథ పథకం ద్వారా నల్గొండ జిల్లాలో 690 గ్రా మాలకు మంచినీరు అందిస్తున్న కార్మికులకు అతి తక్కువ 10వేల నుండి 12000 మాత్రమే వేతనా లు ఇస్తున్నారని అవి కూడా నెల నె ల ఇవ్వకుండా ఆరు నెలలకు ఒక సారి ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతినెల 5వ తేదీలోపు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. జిల్లా అధికారి సమక్షంలో కాంట్రాక్టులతో జరిగిన ఒప్పందం ప్రకారం పెంచిన వేతనాలను జన వరి నుండి అమలు చేస్తూ పెండిం గ్ వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్ట్ కార్మికుల ఉ ద్యోగ భద్రత కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేస్తా మని ప్రకటించిందని ఆ కార్పొరే షన్ లో మిషన్ భగీరథ కాంట్రాక్ట్ కార్మికులను కూడా చేర్చి వారి జీవితాల్లో వెలుగులు నింపాలని విజ్ఞప్తి చేశారు. ప్రపంచ కార్మిక దినోత్సవం మే 1న మిషన్ భగీరథ వాటర్ ప్లాంట్ల దగ్గర సిఐటియు జెండాలు ఎగురవేసి కార్మిక వర్గ ఐక్యతను చాటాలని పిలుపుని చ్చారు. తెలంగాణ మిషన్ భగీరథ కాంట్రాక్ట్ వం-ర్కర్స్ అండ్ ఎంప్లా యి స్ యూనియన్ నల్లగొండ జిల్లా అ ధ్యక్షులు జంజరాల శ్రీనివాస్ అ ధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి కుడ్తల సైదులు ఉపాధ్యక్షులు నేలపట్ల అశోక్ కో శాధికారి ఉయ్యాల మురళి, శంకర్ ఆంజనేయులు, పరమేష్, కృష్ణ, సై దులు తదితరులు పాల్గొన్నారు.

# బాధితులను నిందాముంచుతోన్న శివ చవాన్, రామావత్ మధు

## సెలబ్రిటీ హోదా చూసి బాధితు లకు అన్యాయం చేయకండి

## కుల సంఘాలకు RTISS అధ్య క్షులు బాబురామ్ నాయక్ వినతి



**ప్రజా దీవెన, నల్లగొండ :** "మేము ఏ వ్యక్తికో లేదా ఏ సంఘానికో వ్యతి రేకం కాదు, కేవలం అన్యాయానికి మాత్రమే వ్యతిరేకం. మా దగ్గర ఉ న్న పక్కా సాక్ష్యాధారాల ప్రకారం ఒ క సామాన్య బాధితుడికి తీవ్ర అ న్యాయం జరిగింది కాబట్టే, రైట్ టు ఇన్ఫర్మేషన్ సర్వీస్ సొసైటీ (=ః× ాూ) స్పందిస్తోంది" అని సంస్థ వ్య వస్థాపక అధ్యక్షులు కే. బాబురామ్ నాయక్ స్పష్టం చేశారు.నిజమైన బాధితులకు అండగా నిలవాల్సిన కుల సంఘాలు మరియు సమాజ పెద్దలు, కేవలం సెలబ్రిటీ హోదాను చూసి నిందితులకు కొమ్ముకాయ డం అత్యంత విచారకరమని ఆ యన ఆవేదన వ్యక్తం చేశారు. మం గ్లీ సోదరుడైన శివ చవాన్, రామా వత్ మధు కలిసి అమాయక బాధితులను ఏ విధంగా వంచిం చారో సాక్ష్యాధారాలతో సహా బయ టపెడుతున్నామని ఆయన తె లిపారు. గతంలో వీరి వద్ద నమ్మ కంగా క్యాషియర్‌గా పనిచేసిన రా మావత్ రమేష్, వారికి ఎన్నో సేవ లు చేయడమే కాకుండా, తన సొం త డబ్బులను కూడా ఇచ్చి ఆదుకు న్నాడు. నేడు అదే వ్యక్తిని నట్టేట ముంచి, సెలబ్రిటీ హోదాతో తప్పిం చుకోవాలని చూడటం దారుణమ ని పేర్కొన్నారు. బాధితుడు న్యా యం కోసం తమ సంస్థను ఆశ్ర యించాడని, అతని వద్ద ఉన్న ప్రా మిసరీ నోట్లు మరియు వీడియో సాక్ష్యాలు నిందితుల అక్రమాలను స్పష్టం చేస్తున్నాయని బాబురామ్ నాయక్ వివరించారు కుల సంఘా లకు మరియు నాయకులకు బా బురామ్ నాయక్ కోరారు. సమాజంలో పేరుంది కదా అని, లేదా సెలబ్రిటీల కుటుంబ స భ్యులు అని వారి వైపు చూడటం ఆపి, మోసపోయిన బాధితుల వైపు చూడండి. ఆడంబరాలను చూసి వారు చెప్పే అబద్ధాలను నమ్మకండి. నిజాన్ని గ్రహించండి, బాధితుల వద్ద ఉన్న వాస్తవాలను, సాక్ష్యాలను పరిశీలించండి. కుల సంఘాల నాయకులు ఇప్పటికైనా మేల్కొని, నిష్పక్షపాతంగా విచార ణ చేసి బాధితులకు భరోసా ఇవ్వా లని కోరారు. "డబ్బు, పలుకుబడి ఉన్నాయి కదా అని బాధితులను తక్కువ అంచనా వేయకండి. న్యా యం గెలుస్తుందనే నమ్మకం మాకు ఉంది. మా సంస్థ ఎప్పుడూ నిజా యితీ వైపే ఉంటుంది, తన-మన అనే విభేదాలు మాకు లేవు. పేదల పక్షాన నిలబడి న్యా యం జరిగే వరకు మా పోరాటం కొనసాగు తుందని బాబురామ్ నాయక్ డిమాండ్ చేశారు.

# ఘనంగా సింహాద్రి అప్పన్నస్వామి చందనోత్సవం

## తొలచందన దర్శనం చేసుకున్న అశోకగజపతి

## ప్రభుత్వం తరపున హోంమంత్రి అని పట్టువస్త్రాలు సమర్పణ

**విశాఖపట్టణం,ఏప్రిల్20 :** సింహాద్రి అప్పన్నస్వామి చందనోత్సవం ఘనంగా జరుగుతోంది. సోమవారం తెల్లవారుజాము నుంచే భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. తెల్లవారుజామున ఆలయ వంశ పారంపర్య ధర్మకర్త, గోవా గవర్నర్ అశోక్ గజపతిరాజు కుటుంబం స్వామివారికి తొలి చందన సమర్పణ చేసి దర్శనం చేసుకుంది. రాష్ట్ర ప్రభుత్వం తరపున హోం మంత్రి అనిత స్వామికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం తితిదే దేవస్థానం స్వామికి పట్టువస్త్రాలు సమర్పించింది. మంత్రులు కొండపల్లి శ్రీనివాస్, కొల్లు రవీంద్ర తదితరులు స్వామివారిని దర్శించుకున్నారు. స్వామివారి నిజరూప దర్శనానికి లక్షల మంది భక్తులు తరలిరానుండటంతో పకడ్బందీ ఏర్పాట్లు చేశారు అయితే సింహాచలం

చందనోత్సవంలో భక్తుల కష్టాలు వర్ణనాతీతంగా మారాయి. సింహాచలం అప్పన్నస్వామి చందనోత్సవానికి భక్తులు భారీగా తరలిరావడంతో కొంద ఇబ్బంది ఏర్పడింది. దాంతో భక్తులు గంటల తరబడి సింహాచలం బస్టాండ్‌లోనే ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. బస్టాండ్‌లో సైతం భక్తుల రద్దీ ఎక్కువగా ఉండటంతో పోలీసులు వారిని కంట్రోల్ చేయలేకపోయారు. బస్టాండ్‌కు నుంచి సింహాచలం కొండపైకి వెళ్లే బస్సుల్లో భక్తులు కిక్కిరిసి పోయారు. బస్సులు ఎక్కడానికి ఎగబడిపోయారు. సరైన ఏర్పాట్లు చేయకపోవడంత భక్తుల అవస్థలు తప్పడం లేదు. గంటల తరబడి క్యూలైన్లలోనే ఉంటున్నామని, కనీస సౌకర్యాలు కూడా ఏర్పాట్లు చేయలేదని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



# శ్రేయస్ అయ్యర్‌కు ప్రమోషన్!

పంజాబ్ కింగ్స్ ) కెప్టెన్ శ్రేయస్ అయ్యర్‌కు భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) భారీ ప్రమోషన్ ఇచ్చే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఐపీఎల్ 2026 సీజన్‌లో శ్రేయస్ అయ్యర్ అటు కెప్టెన్‌గా.. ఇటు ఆటగాడిగా అద్భుత ప్రదర్శన కనబరుస్తుండటంతో టీమిండియా టీ20 సారథ్య బాధ్యతలు అప్పగించాలని బీసీసీఐ భావిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఐపీఎల్ 2026 సీజన్ ముగిసిన వెంటనే టీమిండియా టీ20 సిరీస్ కోసం ఐర్లాండ్ పర్యటనకు వెళ్లనుంది. ఈ పర్యటనకు శ్రేయస్ అయ్యర్‌ను కెప్టెన్‌గా ఎంపిక చేసే అవకాశాలు ఉన్నట్లు బీసీసీఐ వర్గాలు మీడియాకు తెలిపాయి. మూడు వేర్వేరు ఐపీఎల్ ఫ్రాంచైజీలను ఫైనల్స్‌కు చేర్చిన ఏకైక కెప్టెన్‌గా శ్రేయస్ అయ్యర్ రికార్డ్ సాధించిన సంగతి తెలిసిందే. కెప్టెన్‌గానే కాకుండా బ్యాటర్‌గానూ అయ్యర్ సత్తా చాటుతున్నాడు. అతని సారథ్యంలో పంజాబ్ కింగ్స్ సరికొత్త చరిత్రను లిఖించింది. ఐపీఎల్ చరిత్రలోనే తొలి 6 మ్యాచ్‌ల్లో ఓటమెరుగని జట్టుగా పంజాబ్ నిలిచింది. ఈ ప్రదర్శన నేపథ్యంలోనే అయ్యర్‌కు టీమిండియా టీ20 కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించాలనే డిమాండ్ సర్వత్రా వ్యక్తమవుతోంది. మరోవైపు ప్రస్తుత టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ గతేడాదిగా పేలవ ఫామ్‌తో ఇబ్బంది పడుతున్నాడు. దాంతో అయ్యర్‌కు సారథ్య బాధ్యతలు అప్పగించాలని అభిమానులతో పాటు మాజీ క్రికెటర్లు డిమాండ్ చేస్తున్నారు.వచ్చే ఏడాది టీమిండియాకు బిజీ షెడ్యూల్ ఉంది. వన్డే ప్రపంచకప్ 2027తో పాటు ఆసియా గేమ్స్, భారత్-వెస్టిండీస్ టీ20 సిరీస్‌లు ఏకకాలంలో జరగనున్నాయి. దాంతో రెండు వేర్వేరు టీ20 టీమ్స్‌ను సిద్ధం చేయాలనే యోచనలో బీసీసీఐ ఉంది. ఈ క్రమంలోనే చాలా మంది ఆటగాళ్లకు భారత జట్టు తరఫున అరంగేట్రం చేసే అవకాశం లభించనుంది. మరోవైపు సూర్యకుమార్ యాదవ్ వయస్సు పెరుగుతుండటంతో పాటు భవిష్యత్తు అవసరాల కోసం మరొక కెప్టెన్‌ను సిద్ధం చేసుకోవడానికి కూడా ఇదే మంచి అవకాశమని బీసీసీఐ భావిస్తోంది. ఆసియా గేమ్స్, భారత్ వర్సెస్ వెస్టిండీస్ టీ20 సిరీస్ ఒకే సమయంలో జరగనున్నాయి. అందుకే రెండు వేర్వేరు టీ20 జట్లు ఆడేలా మేం ప్రణాళికలు సిద్ధం చేయాలి. అంతర్జాతీయ మ్యాచ్‌ల కోసం ఇప్పటి నుంచే 30-35 మంది క్రికెటర్ల బృందాన్ని అందుబాటులో ఉంచుకోవడం ముఖ్యం. అప్‌కమింగ్ ఐర్లాండ్ టూర్‌తో పాటు యూకే పర్యటనలకు సాధారణంగా వెళ్లే దానికంటే ఎక్కువ మంది ఆటగాళ్లను ఎంపిక చేస్తాం. ఇదే విధానం ఆసియా క్రీడలకు కూడా కొనసాగుతుంది.'అని ఓ బీసీసీఐ అధికారి మీడియాకు తెలిపాడు. టీమిండియా టీనేజ్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీతో పాటు ప్రియాంశ్ ఆర్య, అనుకుల్ రాయ్, శశాంక్ సింగ్, అంగ్‌క్రిష్ రఘువంశీలకు టీమిండియా తరఫున ఆడే అవకాశం దక్కనుంది. ఐపీఎల్ 2026 సీజన్‌లో ఈ ఆటగాళ్లు అద్భుతమైన ప్రదర్శన కనబరుస్తున్నారు. ముఖ్యంగా వైభవ్ సూర్యవంశీపై అందరి కళ్లు ఉన్నాయి. అతను భారత్ తరఫున అరంగేట్రం చేస్తే.. ఈ ఘనత సాధించిన అత్యంత పిన్న వయస్కుడిగా రికార్డ్ సాధించనున్నాడు. ఆయుష్ బదోనితో పాటు రజత్ పాటిదార్‌లకు టీమిండియా పిలుపు దక్కనుంది. బౌలింగ్‌లో రవిబిష్ణోయ్, ఖలీల్ అహ్మద్, ప్రసిధ్ కృష్ణలు రీఎంట్రీ ఇచ్చే ఛాన్స్ ఉంది. కార్తీక్ త్యాగి పేరును కూడా సెలెక్టర్లు పరిశీలించనున్నారు. వికెట్ కీపర్-బ్యాటర్‌గా ధ్రువ్ జురెల్ రేసులో అందరికంటే ముందున్నాడు.

## టీమ్‌ఇండియాలో చోటు కోసం పెరిగిన పోటీ

ఐపీఎల్ వచ్చినప్పటి నుంచి టీమ్‌ఇండియాలో చోటు కోసం పోటీ ఎక్కువైంది. ఈ దేశవాళీ టోర్నీమెంట్?లో రాణించి అనేకమంది కుర్రాళ్లు తమ సత్తాను ప్రపంచానికి చాటుకున్నారు. దీంతో ఆయా ప్లేయర్లను జట్టులోకి తీసుకోవాలనే డిమాండ్లు పెరుగుతున్నాయి. అయితే ఇది సెలక్టర్లకు సవాల్?గా మారింది. ఎవరిని ఎంపిక చేయాలి? అనేది కష్టంగా మారింది. ఒక్కోసారి ఈ విషయంలో సెలక్షన్ కమిటీ పలుమార్లు విమర్శలు ఎదుర్కొంటోంది. అందుకే బీసీసీఐ కొత్త ప్లాన్ చేస్తున్నట్లు క్రికెట్ వర్గాలు పేర్కొన్నాయి.ప్రస్తుతం ఫామ్?లో ఉన్న ఆటగాళ్ల సంఖ్య చాలా ఎక్కువగా ఉంది. అందుకే 30 నుంచి 35 మంది ఆటగాళ్లతో రెండు టీ20 జట్లు తయారు చేయాలని బీసీసీఐ ఆలోచిస్తుంది. ఈ మేరకు సెలక్షన్ కమిటీ ఓ జాబితా తయారు చేస్తున్నందని టాక్ వినిపిస్తుంది. దీంతో ఒకే సమయంలో మన రెండు జట్లు వేర్వేరు ప్రత్యర్థులతో ఒకేసారి బరిలో దిగవచ్చు. ఈ విధంగా బీసీసీఐ ప్లాన్ చేస్తుంది. అటు అంతర్జాతీయ ద్వైపాక్షిక సిరీస్?లు, మరోవైపు ఆసియా గేమ్స్? లాంటి ప్రతిష్ఠాత్మక పోటీలకు ఒకేసారి ఆడేలా ప్రణాళిక సిద్ధం చేస్తోంది. ఇందులో ఒక జట్టుకు ఎప్పటిలాగే సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్?గా ఉంటాడు. ఇంకో జట్టుకు శ్రేయస్ అయ్యర్?కు నాయకత్వ బాధ్యతలు అప్పగించే అవకాశం ఉంది. 'ఆసియా క్రీడలు, వెస్టిండీస్?తో సిరీస్ ఒకే టైమ్?లో ఉండనున్నాయి. అందువల్ల రెండు జట్లను బరిలోకి దింపేందుకు సన్నాహాలు చేస్తున్నాం. ఇందుకోసం 30- 35 ఆటగాళ్లతో కూడిన లిస్ట్? రెడీ అవుతోంది. ఐర్లాండ్, ఇంగ్లాండ్ టూర్లకు కూడా ఈ లిస్ట్?లో నుంచే ఎంపిక చేస్తాం. ఇక ప్రస్తుతం ఐపీఎల్?లో ఆడుతున్న కుర్రాళ్లకు ఇది గోల్డెన్ ఛాన్స్. మెరుగైన ప్రదర్శన కనబర్చిన ఆటగాళ్లను ఎంపిక చేస్తాం. అయితే రెండు జట్లు కూడా పటిష్ఠంగానే ఉండాలని బోర్డు భావిస్తోంది' అని బోర్డు మెంబర్ ఒకరు చెప్పారు. ఈ ఏడాది సెప్టెంబర్- అక్టోబర్? విండోలో భారత్?కు వెస్టిండీస్?తో టీ20 సిరీస్? ఉంది. స్వదేశంలో విండీస్?తో టీమ్‌ఇండియా 5 మ్యాచ్?ల సిరీస్? ఆడనుంది. అదే సమయంలో మరోవైపు జపాన్ వేదికగా ఆసియా క్రీడలు ప్రారంభం కానున్నాయి. ఈ పోటీల్లో క్రికెట్ క్రీడ కూడా ఉంటుంది. అందుకే ఇలాంటి సందర్భాల్లో రెండు జట్లు ఉంటే బాగుంటుందని బోర్డు భావిస్తోంది. ఒక జట్టు విండీస్?తో సిరీస్?కు, ఇంకో టీమ్ ఆసియా గేమ్స్?లో పాల్గొంటుంది. ఇలా రెండు జట్లను గతంలో బీసీసీఐ ప్రయత్నించి సక్సెస్ అయ్యింది. 2022 ఆసియా క్రీడల్లో భాగంగా క్రికెట్?ను చేర్చారు. ఆ పోటీల్లో 2023 అక్టోబర్?లో మ్యాచ్?లు నిర్వహించారు. అదే సమయంలో సీనియర్ ఆటగాళ్ల జట్టు వన్డే వరల్డ్?కప్ కోసం సన్నద్ధం అవుతోంది. అందుకే రుతురాజ్ గైక్వాడ్ నేతృత్వంలోని యువ జట్టును బీసీసీఐ చైనాకు పంపింది. ఆ క్రీడల్లో సత్తా చాటిన యువ భారత్ గోల్డ్ మెడల్ సాధించింది.

# ముంబై గెలుపు బాట..




### గుజరాత్‌పై భారీ విజయం
### తిలక్ వర్మ సూపర్ సెంచరీ

అహ్మదాబాద్ : వరుసగా నాలుగు ఓటముల తర్వాత ముంబై ఇండియన్స్ మళ్లీ గెలుపుబాట పట్టింది. సోమవారం ఇక్కడ పూర్తి ఏకపక్షంగా సాగిన పోరులో గుజరాత్ టైటాన్స్‌ను 99 పరుగుల తేడాతో చిత్తుచేసి భారీ విజయాన్ని నమోదుచేసింది. ఫస్ట్ బ్యాటింగ్ చేసిన ముంబై.. తిలక్ వర్మ (45 బంతుల్లో 101 నాటౌట్, 8 ఫోర్లు, 7 సిక్స్‌లు), నమన్ ధీర్ (32 బంతుల్లో 45, 6 ఫోర్లు, 1 సిక్స్) రాణించడంతో ఆ జట్టు 20 ఓవర్లకు 5 వికెట్లు నష్టపోయి 199 రన్స్ చేసింది. ఛేదనలో టైటాన్స్ ఏ దశలోనూ గెలుపు దిశగా సాగలేదు. ముంబై బౌలర్లు క్రమం తప్పకుండా వికెట్లు పడగొట్టి ఆ జట్టును 15.5 ఓవర్లలో 100 పరుగులకే కట్టడిచేశారు. వాషింగ్టన్ సుందర్ (26) టాప్ స్కోరర్. మ్యాచ్‌లో ఇంపాక్ట్ ప్లేయర్‌గా బరిలోకి దిగిన అశ్వని కుమార్ (4/24) నాలుగు వికెట్లు తీయగా ఘజన్‌ఫర్, మిచెల్ శాంట్నర్ తలా రెండు వికెట్లు పడగొట్టి టైటాన్స్‌ను కోలుకోనీయకుండా చేశారు. హ్యాట్రిక్ విజయాల తర్వాత టైటాన్స్ మళ్లీ ఓడగా ఆ జట్టుకు టోర్నీలో ఇది మూడో పరాభవం.



**తిలక్ షో**

తొలుత బ్యాటింగ్ చేసిన ముంబై.. రబాడా (3/33)

విజృంభణతో పవర్ ప్లేలో డికాక్ (13), డానిష్ (2), సూర్యకుమార్ (15) వికెట్లను కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. ఈ క్రమంలో నమన్‌తో కలిసి తిలక్ ముంబై ఇన్నింగ్స్‌ను పునర్నిర్మించాడు. ఈ జోడీ నాలుగో వికెట్‌కు 52 పరుగులు జోడించగా నమన్ నిష్క్రమించినా హార్దిక్ (15)అండగా తిలక్ రెచ్చిపోయాడు. 22 బంతుల్లో 19 పరుగులే చేసిన అతడు.. ప్రసిద్ధ్ 15వ ఓవర్లో గేర్ మార్చి 6, 4, 4 బాదాడు. అదే ఊపులో రషీద్ ఓవర్లోనూ రెండు బౌండరీలు రాబట్టిన అతడు.. అశోక్ 18వ ఓవర్లో మూడు సిక్స్‌లు, రెండు బౌండరీలు దంచాడు. ఆఖరి ఓవర్లోనూ రెండేసి సిక్స్‌లు, ఫోర్లతో 22 రన్స్ రాబట్టి తన ఐపీఎల్ కెరీర్‌లో మొదటి శతకాన్ని నమోదుచేశాడు. మొదట 19 బంతుల్లో 22 రన్స్ మాత్రమే చేసిన అతడు.. తర్వాత 23 బంతుల్లో 82 పరుగులు రాబట్టడం గమనార్హం.

### సంక్షిప్త స్కోర్లు

ముంబై: 20 ఓవర్లకు 199/5 (తిలక్ 101లి, నమన్ 45, రబాడా 3/33, సిరాజ్ 1/25);

గుజరాత్: 15.5 ఓవర్లకు 100 ఆలౌట్ (వాషింగ్టన్ 26, షారుక్ 17, అశ్వని 4/24, ఘజన్‌ఫర్ 2/17)

# పంజాబ్ నయా రికార్డు..

ఐపీఎల్ 2026లో అన్ బీటెన్ గా ఉన్న ఏకైక టీమ్ పంజాబ్ కింగ్స్ జోరు కొనసాగుతోంది. వరుసగా మూడో విజయంతో హ్యాట్రిక్ సాధించి, పాయింట్ల పట్టికలో తన ప్లేస్ ను మరింత పటిష్టం చేసుకుంది. అలాగే ఈ టోర్నీలో ఐదో విజయాన్ని సాధించి, ప్లే ఆఫ్స్ వైపు వడివడిగా అడుగులు వేస్తోంది. ఇక ఆదివారం సొంతగడ్డ చండీగఢ్ మైదానంలో జరిగిన మ్యాచ్ లో లక్నో సూపర్ జెయింట్స్ పై 51 పరుగులతో ఘనవిజయం సాధించింది. అంతకుముందు టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన పంజాబ్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లకు 254 పరుగులు చేసింది. ఈ సీజన్లో ఇదే అత్యధిక స్కోరు కావడం విశేషం. పంజాబ్ బ్యాటర్లు 21 సిక్సర్లతో సత్తా చాటారు. ఓపెనర్ ప్రియాంశ్ ఆర్య తూఫాన్ ఇన్నింగ్స్ (37 బంతుల్లో 93, 4 ఫోర్లు, 9 సిక్సర్లు) తో సిక్సర్ల సునామీ సృష్టించాడు. బౌలర్లలో సిద్ధార్థ్, మహ్మద్ షమీకి రెండు వికెట్లు దక్కాయి. అనంతరం ఛేదనలో ఓవర్లన్నీ ఆడిన లక్నో.. 5 వికెట్లకు 200 పరుగులకు పరిమితమైంది. రిషభ్ పంత్ కెప్టెన్ ఇన్నింగ్స్ (23 బంతుల్లో 43, 1 ఫోర్, 4 సిక్సర్లు) తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. మార్కో యాన్సెన్ కు రెండు వికెట్లు దక్కాయి. ఓవరాల్ గా ఈ విజయంతో పంజాబ్ 11 పాయింట్లతో పాయింట్ల పట్టికలో అగ్రస్థానాన్ని మరింత పటిష్ట పరుచుకుంది. సోమవారం అహ్మదాబాద్ లో జరిగే మ్యాచ్ లో ముంబై ఇండియన్స్ తో గుజరాత్ టైటాన్స్ తలపడనుంది. భారీ టార్గెట్ తో బరిలోకి దిగిన లక్నో.. ఓపెనర్లలో ఒక మార్పు చేసింది. విధ్వంసక మిషెల్ మార్ష్ (40)కు తోడుగా యువ బ్యాటర్ ఆయుష్ బదోనీ (35)ని పంపింది. అయితే ఈ మూవ్ ఓ మాదిరిగా పని చేసిందనే చెప్పాలి. ఆరంభంలో కాస్త నెమ్మదిగా ఆడిన ఈ జంట ఆ తర్వాత జోరు కనబర్చారు. ఓవర్ కు పది పరుగుల రన్ రేట్ తో పరుగులు సాధించిన లక్నో.. పవర్ ప్లేలో 61 పరుగులు సాధించి, ఆఖరు బంతికి ఆయష్ వికెట్ ను కోల్పోయింది. వన్ డౌన్ లో వచ్చిన రిషభ్ పంత్ ఉన్నంత సేపు వేగంగా ఆడే ప్రయత్నం చేశాడు. పంత్ తో కలిసి 48 పరుగులు జోడించిన తర్వాత మార్ష్ ఔటవడంతో 109 పరుగుల వద్ద లక్నో రెండో వికెట్ ను కోల్పోయింది.




# విజయం సాధించాలనే ఉద్దేశంతోనే టీమ్ కాంబినేషన్‌ను మార్చాం


### ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా



ఎలాగైనా విజయం సాధించాలనే ఉద్దేశంతోనే టీమ్ కాంబినేషన్‌ను మార్చామని ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా తెలిపాడు. డానిష్ మలేవార్, క్రిష్ భగత్ అరంగేట్రం చేస్తున్నారని తెలిపాడు. ఈ ఇద్దరి కోసం ర్యాన్ రికెల్టన్, ట్రెంట్ బౌల్ట్‌లపై వేటు వేసామని చెప్పాడు. ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా అహ్మదాబాద్ వేదికగా గుజరాత్ టైటాన్స్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగింది. తుది జట్టులో రెండు మార్పులు చేశామని టాస్ సందర్భంగా వెల్లడించిన హార్దిక్ పాండ్యా.. తమ జట్టు పుంజుకోవడానికి ఈ మ్యాచ్ చివరి అవకాశామని చెప్పాడు. 'టాస్ గెలిస్తే మేం కూడా బౌలింగ్ ఎంచుకోవాలని అనుకున్నాం. ఒక జట్టుగా పుంజుకోవడానికి ఇది మాకు చివరి మ్యాచ్. ముంబై ఇండియన్స్ సత్తా చూపించాలని, అందుకోసం ఎలా ఆడాలనే విషయాల గురించి మేం చర్చించుకున్నాం. అందరూ ఈ మ్యాచ్ కోసం ఆసక్తిగా ఉన్నారు. గతంలో ఇలాంటి విపత్కర పరిస్థితుల నుంచి మేం పుంజుకున్నాం. ఈ సారి కూడా గెలుపు బాట పట్టాలనే పట్టుదలతో ఉన్నాం. ఒకరికొకరు అండగా ఉంటూ ముందుకు సాగాలనుకుంటున్నాం. కష్టకాలం ఉండవచ్చు, కానీ ఒకరికొకరు తోడుగా ఉంటూ అత్యుత్తమ ప్రదర్శన ఇవ్వడమే లక్ష్యంగా పెట్టుకున్నాం. మేం జట్టుగా మెరుగపడాలి. మా ఓటములకు ఒకే ఒక కారణాన్ని నేను చెప్పలేను. మేం కలిసి గెలుస్తాం. కలిసి ఓడిపోతాం. కాబట్టి ఒక సమూహంగా మేం మెరుగుపడాలి. ఇదొక కొత్త రోజు.. సూర్యుడు మళ్ళీ ఉదయించాడు. మేము సానుకూల దృక్పథంతో ఉన్నాం. మా జట్టులో ఈరోజు ఇద్దరు ఆటగాళ్లు అరంగేట్రం చేస్తున్నారు. డానిష్ మలేవార్‌తో పాటు క్రిష్ భగత్ బరిలోకి దిగుతున్నారు. క్రిష్ భగత్ మాకు నెట్ బౌలర్‌గా సేవలందించాడు. అతని ప్రదర్శన మమ్మల్ని ఆకట్టుకుంది. మూడు రోజుల క్రితమే అతను ప్రధాన జట్టులోకి వచ్చాడు. జీవితం అంటే ఇదే. ఈ రోజు అతను తుది జట్టులో ఆడుతున్నాడు.'అని హార్దిక్ పాండ్యా చెప్పుకొచ్చాడు. మరోవైపు టాస్ గెలిచిన శుభ్‌మన్ గిల్.. బౌలింగ్ ఎంచుకున్నాడు. పిచ్ కండిషన్స్ నేపథ్యంలోనే ఈ నిర్ణయం తీసుకున్నామని చెప్పాడు. తుది జట్టులో ఎలాంటి మార్పులు లేకుండా విన్నింగ్ కాంబినేషన్‌తో బరిలోకి దిగుతామని చెప్పాడు.







# వచ్చేయేడు స్టార్ హీరోల సందడి

## భారీ బడ్జెట్‌తో వస్తున్న ప్రముఖ హీరోల మూవీస్

తెలుగు చలనచిత్ర పరిశ్రమకే కాదు.. ఇండియన్ సినిమా హిస్టరీలో 2027 సంవత్సరం ఒక మైలురాయిగా నిలవబోతోంది. స్టార్ హీరోలందరూ గ్లోబల్ మార్కెట్‌ను లక్ష్యంగా చేసుకుని భారీ బడ్జెట్ చిత్రాలతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఇండియన్ సినిమా స్థాయిని పెంచేలా, మునుపెన్నడూ లేని విధంగా ఈ క్రేజీ ప్రాజెక్టులు విడుదల కానున్నాయి. ప్రభాస్, మహేష్ బాబు, ఎన్టీఆర్, అల్లు అర్జున్ భారీ సినిమాలు బ్యాక్ టు బ్యాక్ విడుదల కాబోతున్నాయి. ప్రభాస్, సందీప్ రెడ్డి వంగ కలయికలో రాబోతున్న 'స్పిరిట్' మూవీ 2027 మార్చి 5న విడుదల కానుండగా.. ఈ పవర్‌ఫుల్ యాక్షన్ డ్రామా బాక్సాఫీస్ విధ్వంసం సృష్టిస్తుందని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి. ఇందులో ప్రభాస్ పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించబోతున్నాడు. ఇక దర్శక దిగ్గజం రాజమౌళి, సూపర్ స్టార్ మహేష్ బాబు కాంబినేషన్‌లో రాబోతున్న భారీ ప్రాజెక్ట్ 'వారణాసి' ఏప్రిల్ 7న రిలీజ్ కానుండగా, భారతీయ సినిమాకు హాలీవుడ్ స్థాయిలో కొత్త ప్రమాణాలను నెలకొల్పుతుందనే అంచనాలున్నాయి. ఎన్టీఆర్-ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో రాబోతున్న డ్రాగన్ కూడా వచ్చే ఏడాదిలోనే రిలీజ్‌కు సన్నాహాలు చేస్తున్నారు. 2027 ద్వితీయార్థంలో ఈ హై-వోల్టేజ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ విడుదల కానుందని తెలుస్తోంది. ఇక పుష్ప తర్వాత ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, మాస్ డైరెక్టర్ అట్లీతో చేస్తున్న సైన్స్ ఫిక్షన్ ఫిల్మ్ 'రాకా' కూడా నెక్ట్స్ ఇయర్ ఎండింగ్‌లో రిలీజ్ అయ్యే అవకాశాలు ఉన్నాయి. ఈ సినిమాలో బన్నీ సరికొత్త అవతారంలో కనిపించబోతుండగా.. బాక్సాఫీస్ షేక్ అవడం గ్యారెంటీ అనే హైప్ ఉంది. మొత్తంగా.. వచ్చే ఏడాదిలో ఈ నలుగురు హీరోలు వెయ్యి కోట్ల సినిమాలు ఇవ్వడానికి సిద్ధమవుతున్నారు. ఖచ్చితంగా ఈ సినిమాలతో తెలుగు సినిమా స్థాయి మరింత పెరగడం ఖాయం.



## హోంబలే నుంచి మహావతార్ పరశురామ్

కేజీఎఫ్, కాంతారా, సలార్, మహావతార్ నరసింహ.. ఇలా వరుస బ్లాక్‌బాస్టర్స్‌తో సినిమా స్థాయిని పెంచిన నిర్మాణ సంస్థ హోంబలే ఫిల్మ్స్ నుంచి రాబోతున్న మరో యానిమేటెడ్ దృశ్యకావ్యం 'మహావతార్ పరశురామ్' రాబోతోంది. పరశురామ జయంతి సందర్భంగా 'మహావతార్' సినిమాటిక్ యూనివర్స్‌ని ప్రజెంట్ చేస్తూ ఈ సినిమా టైటిల్ పోస్టర్‌ని, గ్లింప్స్‌ని ఆదివారం మేకర్స్ విడుదల చేశారు. గొడ్డలి చేతబట్టి నరమేధాన్ని సృష్టిస్తున్న పరశురాముడ్ని ఈ పోస్టర్‌లో చూడొచ్చు. పరశురాముడి ముఖాన్ని చూపించకుండా, ఆయన చేతిలో రక్తంతో తడిసిన పరశును(గొడ్డలి), రక్తంతో తడిచి ముద్దయిన యుద్ధభూమిని, దూరంగా భీతితో చూస్తున్న సైన్యాన్ని పోస్టర్‌లో చూపిస్తూ కథపై మరింత ఆసక్తిని పెంచారు మేకర్స్. మహావిష్ణు అవతారాల నుంచి స్ఫూర్తి పొందిన ఈ కథ మోడ్రన్ విజువల్ వండర్‌గా, గ్రేట్ సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్‌తో అలరిస్తుందని మేకర్స్ చెబుతున్నారు. సామ్ సిఎస్ ఈ చిత్రానికి సంగీత దర్శకుడు.



## పెద్దిలో స్పెషల్ సాంగ్ కోసం సంయుక్త మీనన్

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, ఉప్పెన ఫేమ్ బుచ్చిబాబు సానా కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న భారీ ప్రాజెక్ట్ 'పెద్ది'. ఈ సినిమా అనౌన్స్ చేసినప్పటి నుండి దీనిపై అంచనాలు ఆకాశాన్ని తాకాయి. తాజాగా ఈ సినిమా గురించి ఒక క్రేజీ అప్‌డేట్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. ఈ సినిమాలో ఒక ప్రత్యేక గీతం కోసం 'గోల్డెన్ లెగ్' సంయుక్త మీనన్‌ను ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. రామ్ చరణ్ సినిమాల్లో పాటలు, ముఖ్యంగా మాస్ సాంగ్స్ ఏ రేంజ్‌లో ఉంటాయో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. 'పెద్ది' కోసం ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ అదిరిపోయే ట్యూన్ సిద్ధం చేశారని సమాచారం. ఈ మాస్ నంబర్‌లో రామ్ చరణ్ సరసన సంయుక్త మీనన్ ఆడిపాడనుందనే వార్త ఇప్పుడు ఇండస్ట్రీలో హాట్ టాపిక్ అయ్యింది. సంయుక్త తొలిసారిగా అఖండ 2 లో బాలయ్య సరసన జాజికాయ అనే స్పెషల్ సాంగ్ లో నటించి మెప్పించింది. ఇప్పుడు మరోసారి స్పెషల్ సాంగ్‌లో మెగా హీరోతో స్క్రీన్ షేర్ చేసుకోవడం విశేషం. అయితే ఈ స్పెషల్ సాంగ్ లో చరణ్ సరసన మానస వారణాసి, మృణాల్ ఠాకూర్, పూజాహెగ్డే వంటి భామల పేర్లు వినిపించాయి కానీ చివరికి సంయుక్తకు డైరెక్టర్ బుచ్చిబాబు గ్రీన్ సిగ్నల్ ఇసినట్టు తెలుస్తోంది. ఉత్తరాంధ్ర నేపథ్యంలో సాగే స్పోర్ట్స్ డ్రామాగా 'పెద్ది' రూపొందుతోంది. ఇందులో రామ్ చరణ్ మునుపెన్నడూ లేని విధంగా ఒక కొత్త లుక్‌లో కనిపించబోతున్నారు. ఇప్పటికే జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, ఇప్పుడు సంయుక్త మీనన్ స్పెషల్ అట్రాక్షన్‌గా నిలవనుంది. ఈ స్పెషల్ సాంగ్ సినిమాకే హైలైట్‌గా నిలుస్తుందని, బాక్సాఫీస్ వద్ద రికార్డులు తిరగరాయడం ఖాయమని ఫ్యాన్స్ ఖుషీ అవుతున్నారు.

# యూత్ మూవీకి రిషబ్ శెట్టి ఫిదా

ఇటీవల విడుదలై మంచి ఆదరణ సొంతం చేసుకుంటోంది 'యూత్' మూవీ. ఇప్పటికే దీనిపై ఎంతోమంది సెలబ్రిటీలు ప్రశంసలు కురిపించగా.. తాజాగా రిషబ్‌శెట్టి కూడా దీనికి ఫిదా అయ్యారు. ఎక్స్ వేదికగా దీనిపై పోస్ట్ పెట్టారు. చాలాకాలం తర్వాత, ఒక సినిమా చూస్తున్నంతసేపు నేను నవ్వుతూనే ఉన్నాను. 'యూత్' సినిమాలో ఎన్నో భావోద్వేగాలున్నాయి. తల్లిదండ్రులకు ఇచ్చిన గొప్ప బహుమతి 'యూత్'. తెరపై నటీనటులంతా చాలా సహజంగా కనిపించారని రిషబ్ అన్నారు. దర్శకుడి గురించి ప్రత్యేకంగా ప్రస్తావించిన రిషబ్ (ఖీతిబరజీశి ఃూరఃబిబా).. సినిమా రంగానికి కెన్ కరుణాస్ ఒక గొప్ప ఆస్తి అని పేర్కొన్నారు. 'యూత్' కథేంటంటే..: మధ్యతరగతి కుటుంబానికి చెందిన టీనేజర్ ప్రవీణ్ (కెన్ కరుణాస్). అతడి అల్లరి పనుల వల్ల స్కూల్‌లో ఏ అమ్మాయీ తనవైపు కన్నెత్తి కూడా చూడదు. కానీ, ప్రవీణ్ మాత్రం తన స్కూల్ లైఫ్ పూర్తయ్యేలోపు ప్రేమించాలన్న లక్ష్యంతో ప్రయత్నాలు చేస్తుంటాడు. ఈ క్రమంలోనే గంగవల్లి (అనీషా అనిల్ కుమార్), ప్రేషిక (మీనాక్షి దినేష్), సోనాల్ (ప్రియాన్షీ యాదవ్) తన జీవితంలోకి వస్తారు. మరి ఆ ముగ్గురి వల్ల ప్రవీణ్ జీవితం ఎలాంటి మలుపులు తిరిగింది? ప్రేమ, బ్రేకప్, అవమానాలు లాంటి అనుభవాలతో అతడు నేర్చుకున్న జీవిత పాఠమేంటి? ఈ ప్రయాణంలో తన తల్లిదండ్రులు ఉన్నికృష్ణన్ (సూరజ్ వెంజరమూడు), సరోజ (దేవదర్శిని) పాత్రలకి ఉన్న ప్రాధాన్యం ఏంటి? వారి కలల్ని హీరో నెరవేర్చాడా? అన్నది మిగిలిన కథ.



Printed, Published and Owned by : GUNDAGONI LINGAIAH and Printed at MANASA PRINTERS, H.No. 7-848/3,Srinagar Colony,Panagal Road,Nalgonda-508001 . and Published at Manasa Publication H.No. 7-848/3,Srinagar Colony,Panagal Road,Nalgonda-508001. Editor: GUNDAGONI LINGAIAH RNI.No. TELTEL/2013/58044. Cell : 9848457689. gundagoni@gmail.com CEO: KANDHULA VENKATARAMANA